

మున్సిపల్ ఎన్నికలు..
బీజేపీ మేనిఫెస్టో విడుదల


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




మోదీని చంద్రబాబు, బాలకృష్ణ
ఇష్టానుసారం తిట్టారు: రోజా


ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 352 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08, శనివారం 07-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## రష్యా ఆయిల్ బంద్..
## ట్రంప్ వ్యాఖ్యలపై క్రెమ్లిన్ హాట్ కామెంట్స్!



2

ఏ దేశం నుంచి చమురు కొనాలనేది భారత్ ఇష్టమన్న రష్యా
రష్యా సరఫరాను అమెరికా భర్తీ చేయడం అసాధ్యమని స్పష్టీకరణ
ఇంధన భద్రత కోసం భారత్ వైవిధ్యమైన మార్గాల అన్వేషణ

## భారత్‌కు అమెరికా బంపరాఫర్



2లో

ఢిల్లీ: భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా అమెరికాతో జరిగిన ట్రేడ్ డీల్‌లో రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను నిలిపివేసేలా ఒప్పందం కుదుర్చుకుంది. ప్రతిఫలంగా అమెరికా.. భారత్‌కు విధించే ప్రతీకార పన్నును 18 శాతం తగ్గించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాల ప్రతినిధులు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేయనున్నారు.

## 7,8లలో ప్రధాని మోదీ మలేషియా పర్యటన



2లో

న్యూఢిల్లీ: మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఆహ్వానం మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 7, 8 తేదీల్లో ఆ దేశంలో అధికారికంగా పర్యటించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై కీలక చర్చలు జరగనున్నాయి. మోదీ మలేషియాలో పర్యటించడం ఇది మూడోసారి.

## కేసీఆర్ మళ్లీ సీఎం అయితే సూపర్.. ఇదే జనం మాట: కేటీఆర్

- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు
- రైతు బంద్‌కి ఎన్నికలకు ఏం సంబంధం..?
- హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక పట్టించుకోని ప్రభుత్వానికి బుద్ధి చెప్పే అవకాశం ఇదే'



2లో

రాజన్న: మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని రెండేళ్లలో అభివృద్ధి ఏం చేశారని ప్రశ్నిస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అంటున్నారు.

## రాజకీయాల్లో డబ్బుతో కాదు..
# నమ్మకంతో గెలుస్తాం: సీఎం రేవంత్



రేవంత్ పేర్కొన్నారు

- ప్రభుత్వం చేసిందే ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచనలు
- 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది'
- ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచన
- ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం

కరీంనగర్,: రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని..

## రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్ వెనక్కి తీసుకోవాలని హార్వర్డ్ వర్సిటీకి లేఖ పంపాను: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ ఇచ్చిన సర్టిఫికెట్‌పై తీవ్ర అభ్యంతరం
- సర్టిఫికెట్‌ను తక్షణమే రద్దు చేయాలని హార్వర్డ్ యూనివర్సిటీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లేఖ
- రేవంత్‌పై 89 క్రిమినల్ కేసులున్నాయని, ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లారని ఆరోపణ



2



2

## ఉమెన్స్ హాస్టల్‌లో అగ్ని ప్రమాదం.. అమ్మాయిలను కాపాడిన స్థానికులు

## తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్నారు: ఢిల్లీలో వైసీపీ ఎంపీల మీడియా సమావేశం



2లో

లడ్డూ నెయ్యిలో కొవ్వు ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్న వైసీపీ ఎంపీలు
సీబీఐ, సిట్ నివేదికల్లో క్లీన్ చిట్ వచ్చిందని వెల్లడి
సత్యశోధన పరీక్షకు సిద్ధమన్న టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి
రాజకీయ లబ్ధి కోసమే కూటమి విషప్రచారం చేస్తోందని ఆరోపణ
ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ కుట్రలన్న వైసీపీ

అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి నేతలు చేస్తున్న ఆరోపణలను వైసీపీ ఎంపీలు తీవ్రంగా ఖండించారు. లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, సీబీఐ నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని వారు తెలిపారు.

## కాంగ్రెస్ కోఆర్డినేటర్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు!




2

- మున్సిపల్ ఎన్నికల కోసం కోఆర్డినేటర్ల జాబితాను టీపీసీసీ విడుదల
- అనూహ్యంగా ఈ జాబితాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పేర్లు కనిపించడం

# మీరు చేసింది మహా పాపం...
# ఏక సభ్య కమిషన్ వేస్తున్నాం: సీఎం చంద్రబాబు

- తిరుమల నెయ్యి కల్తీపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజం
- గత వైసీపీ ప్రభుత్వం 2022 నివేదికను ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టిందని ఆరోపణ
- సీఎంగా బాధ్యతలు చేపట్టగానే ప్రక్షాళన మొదలుపెట్టానని వెల్లడి
- పామాయిల్, కెమికల్స్, జంతువుల కొవ్వుతో నెయ్యి తయారు చేశారని ఆగ్రహం
- దేవుడితో పెట్టుకోవద్దని, భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దని తీవ్ర హెచ్చరిక



2లో

అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ వ్యవహారాన్ని తొక్కిపెట్టి, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని, ఇది క్షమించరాని మహా పాపం అని ఆయన అభివర్ణించారు. దేవుడితో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులను, అపవిత్ర ఘటనలను గుర్తుచేస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ ఉండవల్లిలో కూటమి నేతల కీలక సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.

భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు

కరడుగట్టిన నేరస్థులు అసత్యాన్ని ఎలా నమ్మిస్తారో, అలాగే గత పాలకులు ఇప్పుడు మాట్లాడుతున్నారని చంద్రబాబు అన్నారు. "సీబీఐ నివేదికలో కల్తీ లేదని ఎక్కడా చెప్పలేదు. అయినా, కల్తీ జరగలేదని ఎదురుదాడి చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. రాష్ట్రంలోని భక్తులందరికీ ఒక సామాన్య భక్తుడిగా విజ్ఞప్తి చేస్తున్నా. దేవునికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాలి. ఈ దోషులను కఠినంగా శిక్షిస్తాం. ఏకసభ్య కమిషన్ వేసి సమగ్ర విచారణ జరిపిస్తాం. ఇప్పటివరకు ఉన్న నివేదికలన్నీ ఆ కమిషన్ ముందు ఉంచుతాం. అవసరమైతే కోర్టులోనూ అదనపు సమాచారం సమర్పిస్తాం. ఇది దేవుడిచ్చిన బాధ్యత, దైవ కార్యం.

## తిరుమల లడ్డూ వ్యవహారంలో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదు: పవన్ కల్యాణ్



2

- గత వైసీపీ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆరోపణలు
- తిరుమల లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు పామాయిల్, రసాయనాలు వాడారని వ్యాఖ్య
- అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి కూడా లక్ష కల్తీ లడ్డూలు పంపారని ఆరోపణ
- గత ప్రభుత్వం దేవుడిపైనే పగబట్టిందని, ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని విమర్శ
- ఈ వ్యవహారంలో ఎక్కడా సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వలేదని, వాస్తవాలు బయటపెడతామని స్పష్టీకరణ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో గత ప్రభుత్వ హయాంలో భారీ కుంభకోణం జరిగిందని

## రెండేళ్లుగా శ్రీవారి లడ్డూల్లో కల్తీ నెయ్యి.. తెలిసినా వైసీపీ ప్రభుత్వం మౌనంగా ఉంది



2

- తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని పయ్యావుల కేశవ్ వెల్లడి
- ఈ వ్యవహారం తెలిసినా గత వైసీపీ ప్రభుత్వం నివేదికను తొక్కిపెట్టిందని ఆరోపణ
- నెయ్యిలో చేపల నూనె, జంతు కొవ్వు కలిసినట్లు ఎన్‌డీడీబీ రిపోర్ట్ ఇచ్చిందని వెల్లడి

## రష్యా ఆయిల్ బంద్..
## ట్రంప్ వ్యాఖ్యలపై క్రెమ్లిన్ హాట్ కామెంట్స్!

ఢిల్లీ: భారత్, రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపివేసి, అమెరికా నుంచి కొనుగోలు చేసేందుకు ప్రధాని మోదీ అంగీకరించారన్న డొనాల్డ్ ట్రంప్ ప్రకటన అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో రష్యా (క్రెమ్లిన్) బుధవారం అత్యంత వ్యూహాత్మకంగా స్పందించింది. భారత్ తన చమురు అవసరాల కోసం ఇతర దేశాల వైపు చూడటం కొత్తేమీ కాదని, అది తమకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం కాదని రష్యా అధికార ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. అయితే, చమురు కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు న్యూఢిల్లీ నుంచి తమకు ఎటువంటి అధికారిక సమాచారం అందలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే, రష్యా ఇచ్చే భారీ స్థాయి చమురును అమెరికా భర్తీ చేయడం ఆచరణాత్మకంగా అసాధ్యమని ఇంధన రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారత్ ప్రస్తుతం రష్యా నుంచి రోజుకు 15 నుంచి 20 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటోంది. అమెరికా సరఫరా చేసే తేలికపాటి చమురు భారతీయ రిఫైనరీలకు సరిపోదని, రష్యా ఇచ్చే యురల్స్ గ్రేడ్ చమురుకు అది ప్రత్యామ్నాయం కాలేదని నిపుణులు గుర్తు చేస్తున్నారు. నిజానికి 2021 వరకు భారత చమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం 0.2 శాతం మాత్రమే ఉండేది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా రాయితీపై చమురు ఇవ్వడంతో భారత్ అతిపెద్ద కొనుగోలుదారుగా అవతరించింది. ఇప్పుడు ట్రంప్ ఒత్తిడి లేదా వాణిజ్య ప్రయోజనాల దృష్ట్యా భారత్ తన దిగుమతులను వైవిధ్యపరుస్తోంది. ఒకవేళ రష్యా సరఫరాను నిలిపివేస్తే, గ్లోబల్ మార్కెట్‌లో ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 120 డాలర్ల వరకు పెరిగి, అమెరికాలోనే పెట్రోల్ ధరలు రికార్డు స్థాయికి చేరే ప్రమాదం ఉందని రష్యా హెచ్చరిస్తోంది.

## భారత్‌కు అమెరికా బంపరాఫర్

మొదటి పేజి తరువాయి

ఈ ఒప్పందంపై ఇరు దేశాల ప్రతినిధులు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేయనున్నారు. అదే సమయంలో అమెరికా నుంచి భారత్ సైతం 500 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనం, సాంకేతిక ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ప్రకటనపై వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ సైతం స్పష్టత ఇచ్చారు. సీనియర్ అమెరికా అధికారులు వచ్చే వారం ఢిల్లీలో ఒప్పందంపై సంతకం చేయడానికి రానున్నట్లు చెప్పారు.   కాగా, ఈ ఫిబ్రవరి 3న భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందం తుది రూపం దాల్చింది. ఈ ఒప్పందం ద్వారా అమెరికా భారతీయ వస్తువులపై విధిస్తున్న సుంకాలను 50శాతం నుంచి 18శాతానికి తగ్గించింది. ఇది రెండు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించి, భారత ఎగుమతులకు కొత్త అవకాశాలు కలిగేందుకు దోహదం చేయనున్నట్లు మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## 7,8లలో ప్రధాని మోదీ మలేషియా పర్యటన

మొదటి పేజి తరువాయి

మోదీ మలేషియాలో పర్యటించడం ఇది మూడోసారి. 2024, ఆగస్టులో ఇరు దేశాల మధ్య కుదిరిన 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' తర్వాత ప్రధాని మోదీ చేస్తున్న పర్యటన ఇదే కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ, అన్వర్ ఇబ్రహీంలు భారత్–మలేషియా సంబంధాలలోని పలు అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, సముద్ర తీర సహకారం తదితర రంగాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. వీటితో పాటు డిజిటల్, ఫైనాన్షియల్ టెక్నాలజీ, ఇంధనం, ఆరోగ్యం, విద్య, సంస్కృతి, పర్యాటక రంగాల్లో పరస్పర సహకారాన్ని ఇరు దేశాల నేతలు సమీక్షించనున్నారు. భవిష్యత్తులో రెండు దేశాల ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా ఈ భేటీలో చర్చించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ మలేషియాలోని భారతీయ కమ్యూనిటీ సభ్యులతో సమావేశం కానున్నారు. పారిశ్రామిక, వ్యాపార రంగ ప్రముఖులతో ఆయన ముఖాముఖి నిర్వహించనున్నారు. ఇదే సమయంలో '10వ భారత్–మలేషియా సీఈఓ ఫోరమ్' కూడా జరగనుంది. ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడం ద్వారా ఇరు దేశాల మైత్రిని మరింత పటిష్టం చేయడమే ఈ భేటీల ప్రధాన ఉద్దేశం. భారత్- మలేషియాల మధ్య సుదీర్ఘమైన చారిత్రక, నాగరికత, సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయి.

## కేసీఆర్ మళ్లీ సీఎం అయితే సూపర్.. ఇదే జనం మాట: కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని రెండేళ్లలో అభివృద్ధి ఏం చేశారని ప్రశ్నిస్తే మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అంటున్నారు. ఉచిత ప్రయాణం అంటే స్త్రీలకు ఫ్రీ ఇచ్చి, పురుషులకు రెట్టింపు చార్జీ వసూలు చేయడమేనా? అని ప్రశ్నించారు.   తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఆయా పార్టీల ముఖ్యనేతలు రంగంలోకి దిగారు. అభ్యర్థుల్ని గెలిపించుకునే బాధ్యతల్ని బుజాన వేసుకున్నారు. ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. గురువారం కేటీఆర్ సిరిసిల్ల మున్సిపల్ ఒకటవ వార్డు జ్యోతి నగర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.  ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో పెన్షన్లు నాలుగు వేలకు పెంచుతామని చెప్పారు. పెంచలేదు. ఎన్నికల తరువాత రైతుబంధు అంటున్నారు. రైతు బంద్‌కి ఎన్నికలకు ఏం సంబంధం..? ఫ్రీ స్కూటి ఇస్తానని, ఇవ్వకుండా లూటీ చేస్తున్నారు. నాపై కోపంతో సిరిసిల్ల జిల్లా తీసేస్తారట. మళ్ళీ కేసిఆర్ ముఖ్యమంత్రి అయితే బాగుంటుందని అంటున్నారు. జ్యోతినగర్ అభివృద్ధి విషయంలో ఏమైనా తప్పు జరిగితే క్షమించండి. కేసీఆర్ కిట్ తీసివేశారు, కేసీఆర్ పేరు ఉందని తీసేస్తారా..? అవసరమైతే ఇందిరమ్మ కిట్ అని పేరుపెట్టి, కొనసాగించాలి. కొత్త సంక్షేమ పథకాలు ఇవ్వడం కాదు, ఉన్న పథకాలు తీసేశారు.ఇక్కడి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి, జ్యోతినగర్ ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తాను.హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక పట్టించుకోని ప్రభుత్వానికి బుద్ధి చెప్పే అవకాశం ఇదే'అని వ్యాఖ్యానించారు.

## రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్ వెనక్కి తీసుకోవాలని
## హార్వర్డ్ వర్సిటీకి లేఖ పంపాను: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ ఇటీవల జారీ చేసిన సర్టిఫికెట్‌పై తీవ్ర వివాదం రేగింది. ఈ సర్టిఫికెట్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అదే యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గురువారం హార్వర్డ్ అధ్యక్షుడికి, డీన్‌కు ఘాటైన ఈ–మెయిల్ పంపారు. దేశంలోనే అత్యధికంగా 89 క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న, ఓటుకు నోటు కేసులో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికి జైలు జీవితం గడిపిన వ్యక్తికి హార్వర్డ్ సర్టిఫికెట్ ఇవ్వడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ కుమార్ తన లేఖలో సీఎం రేవంత్ రెడ్డి ట్రాక్ రికార్డును ప్రస్తావిస్తూ తీవ్రమైన ఆరోపణలు చేశారు.

## ఉమెన్స్ హాస్టల్‌లో  అగ్ని ప్రమాదం.. అమ్మాయిలను కాపాడిన స్థానికులు

ముషీరాబాద్: హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌లో ఉమెన్స్ హాస్టల్‌లో అ?గ్ని ప్రమాద ఘటన చోటుచేసుకుంది. వాష్‌రూమ్‌లో షార్ట్ సర్క్యూట్‌తో గీజర్ పేలి మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమై.. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. మరోవైపు.. మంటలు వ్యాపించిన సమయంలో హాస్టల్‌లో ఉన్న ఇద్దరు అమ్మాయిలను స్థానికులు నిచ్చెన సాయంతో కిందకు తీసుకువచ్చినట్టు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గాంధీనగర్‌లో 'సుధామ పీజీ అకామిడేషన్ ఫర్ విమెన్' హాస్టల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కాగా, వాష్‌రూమ్‌లో షార్ట్ సర్క్యూట్‌తో గీజర్ పేలి మంటలు చెలరేగినట్టు తెలిసింది.  ప్రమాదం జరిగిన సమయంలో హాస్టల్‌లో విద్యార్థినులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కానీ, హాస్టల్‌లో మంటలు వేగంగా వ్యాపించి భవనం నుండి భారీగా పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ముషీరాబాద్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మూడు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలు భారీగా ఎగిసిపడటంతో హాస్టల్‌లోని ఫర్నిచర్, దుస్తులు, ఇతర వస్తువులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఇక, హాస్టల్ యజమాన్యం నుండి వివరాలు సేకరిస్తున్న పోలీసులు.. భవనంలో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## రాజకీయాల్లో డబ్బుతో కాదు..
## నమ్మకంతో గెలుస్తాం: సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి

అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని.. ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు. మనం అబద్ధాలు చెప్పాల్సిన పనిలేదని.. ప్రభుత్వం చేసిందే ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## రెండేళ్లుగా శ్రీవారి లడ్డూల్లో కల్తీ నెయ్యి..
## తెలిసినా వైసీపీ ప్రభుత్వం మౌనంగా ఉంది

అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వినియోగించే నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, ఈ విషయం తెలిసినా గత వైసీపీ ప్రభుత్వం వాస్తవాలను తొక్కిపెట్టిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన ఆరోపణలు చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశంలో గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన విమర్శించారు. ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో సమావేశం ముగిసిన అనంతరం కూటమి నేతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పయ్యావుల మాట్లాడుతూ, ప్రజలకు నిజాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలను బయటపెడుతున్నట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం నాణ్యత తగ్గిందని, నెయ్యి మంచి వాసన రావడం లేదని భక్తుల నుంచి విస్తృతంగా ఫిర్యాదులు వచ్చాయని పయ్యావుల గుర్తుచేశారు. పోటు కార్మికులు సైతం నెయ్యి నూనెలా జారిపోతోందని చెప్పినా, అప్పటి పాలకులు దాన్ని ఆర్గానిక్ నెయ్యి అంటూ తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమల ఈవోగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావు.. అనుమానంతో నాలుగు ట్యాంకర్ల నెయ్యి శాంపిళ్లను గుజరాత్‌లోని నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ) ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపారని వివరించారు. ఎన్‌డీడీబీ ఇచ్చిన నివేదికలో అత్యంత దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయని పయ్యావుల తెలిపారు. ఆ నెయ్యిలో సోయాబీన్, సన్‌ఫ్లవర్, చేపల నూనె, కొబ్బరి నూనె, పామాయిల్, వెజిటెబుల్ ఆయిల్ వంటివి కలిపినట్లు నివేదిక స్పష్టం చేసిందని అన్నారు. అంతటితో ఆగకుండా అందులో జంతు కొవ్వు కూడా కలిసినట్లు తేలిందని, ఇది అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.  "భోలేబాబా డెయిరీలో తయారైన ఈ పదార్థానికి నెయ్యి అని పేరుపెట్టారు. దానికి నెయ్యి వాసన, రూపం వచ్చేందుకు రకరకాల రసాయనాలు కలిపారు. 2022లో మొదలైన ఈ నేరం 2024 వరకు నిరాటంకంగా కొనసాగింది. ఇదంతా తెలిసినా గత ప్రభుత్వం ఈ నివేదికను తొక్కిపెట్టింది" అని పయ్యావుల ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు.

## మీరు చేసింది మహా పాపం... ఏక సభ్య కమిషన్ వేస్తున్నాం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఇది దేవుడిచ్చిన బాధ్యత, దైవ కార్యం. ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

దేవుడితో పెట్టుకోవద్దు.. ఇది దుర్మార్గమైన అపచారం

వైసీపీ నేతలకు దేవుడిపై విశ్వాసం లేకపోవచ్చని, కానీ విశ్వాసం ఉన్న కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే హక్కు వారికి లేదని చంద్రబాబు హెచ్చరించారు. "అంతర్వేదిలో రథం తగలబడితే కందిరీగలు కొరికాయని, ఆంజనేయుడి విగ్రహాన్ని పగలగొడితే 'అదో బొమ్మే కదా, ఇంకోటి పెట్టుకోండి' అని అప్పటి పాలకులు ఎంతో గర్వంగా మాట్లాడారు. ఇవన్నీ చేస్తూ, తిరిగి మాపైనే నిందలు వేశారు. విశ్వాసం లేకపోతే దేవుడి జోలికి రావొద్దు. దేవుడి పవిత్రతను దెబ్బతీయడం దుర్మార్గం. చరిత్రలో ఇప్పటివరకు శ్రీ వెంకటేశ్వర స్వామి జోలికి ఎవరూ రాలేదు. బ్రిటిష్ వాళ్లు కూడా స్వామివారి సంప్రదాయాలను గౌరవించి, మరింత అభివృద్ధి చేశారు. అలాంటిది మీరు చేసిన ఈ పని దుర్మార్గమైన అపచారం" అని ఆయన తీవ్రంగా ఖండించారు.

సీఎంగా బాధ్యతలు చేపట్టగానే ప్రక్షాళన

తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి ప్రాధాన్యతగా పరిపాలన, దైవ కార్యాల ప్రక్షాళనపై దృష్టి సారించానని చంద్రబాబు వివరించారు. "ముఖ్యమంత్రిగా నా కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఒక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించడం నా మొదటి సంతకం. మానవ సేవ కన్నా ముందు మాధవ సేవ




ముఖ్యమని భావించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తిరుమల ప్రక్షాళన కోసం టీటీడీ ఈఓగా శామలరావును నియమిస్తూ రెండో సంతకం చేశాను. ఈ రెండు పనులు పూర్తి చేశాకే ఇతర కార్యక్రమాలు చేపట్టాను" అని ఆయన తెలిపారు. అనంతరం తిరుమలలో పరిస్థితులను సమీక్షించి, కల్తీ జరుగుతోందన్న అనుమానంతో నెయ్యి శాంపిళ్లను నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ)కు పంపించామని, ఆ నివేదికలోనే కల్తీ వాస్తవాలు బయటపడ్డాయని స్పష్టం చేశారు.

2022లోనే నివేదిక.. అయినా తొక్కిపెట్టారు

ఈ కల్తీ వ్యవహారం కొత్తగా బయటపడింది కాదని, 2022లోనే గత వైసీపీ ప్రభుత్వానికి దీనిపై నివేదిక అందిందని చంద్రబాబు సంచలన విషయాలు వెల్లడించారు."2022లో సీఎఫ్టీఆర్ఐ ఇచ్చిన నివేదికలో నెయ్యి కల్తీ జరుగుతోందని చాలా స్పష్టంగా ఉంది. కానీ, ఆ నివేదికను వాళ్లు ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టారు. యథేచ్ఛగా కల్తీ నెయ్యి సరఫరాను కొనసాగించారు" అని ఆయన ఆరోపించారు. ఇప్పుడు ఏర్పాటైన సిట్ విచారణలో మరింత భయంకరమైన నిజాలు బయటపడ్డాయని, నెయ్యి తయారీలో పామాయిల్, ప్రమాదకర రసాయనాలు, చివరికి జంతువుల కొవ్వు (యానిమల్ ఫ్యాట్) కూడా వాడుతున్నట్లు తేలిందని ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

గత ఐదేళ్లలో హిందూమతంపై దాడి

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలు, సంప్రదాయాలపై దాడులు పరాకాష్టకు చేరాయని చంద్రబాబు విమర్శించారు. "ఒకప్పుడు ఇదే అసెంబ్లీలో తిరుమల రెండు కొండలే, ఏడు కొండలు కాదని మాట్లాడినప్పుడు మేం వ్యతిరేకించాం. విజయనగరంలో రాముడి విగ్రహం తల నరికివేస్తే, అక్కడికి వెళ్లి వాస్తవాలు తెలుసుకోవాలనుకున్న నాపైనే కేసు పెట్టారు. అంతర్వేదిలో రథం తగలబడితే ఎలుకలు కొరికాయని చెప్పారు. ఆంజనేయుడి విగ్రహాన్ని పగలగొడితే 'అదో బొమ్మే కదా, ఇంకోటి పెట్టుకోండి' అని అప్పటి పాలకులు ఎంతో గర్వంగా మాట్లాడారు. ఇవన్నీ చేస్తూ, తిరిగి మాపైనే నిందలు వేశారు" అని ఆయన మండిపడ్డారు.

## తిరుమల లడ్డూ వ్యవహారంలో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదు: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వ హయాంలో భారీ కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకు వెళ్లినా, ఇందులో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదని ఆయన గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, భగవంతుడి ముందు వారు మోకరిల్లే వరకు తమ యుద్ధం ఆగదని హెచ్చరించారు. నెయ్యి పేరుతో పామాయిల్, ప్రమాదకరమైన రసాయనాలు వాడి భక్తుల మనోభావాలను, ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యవహారంపై మాట్లాడేటప్పుడు తాము అన్ని పరిణామాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకురావడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఇవాళ ఉండవల్లిలో కూటమి నేతల సమావేశం అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో పవన్ మాట్లాడారు. పవన్ కల్యాణ్ తన ఆరోపణలకు సంబంధించిన గణాంకాలను కూడా మీడియా ముందుంచారు. "తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) ఓ నిర్దిష్ట కంపెనీ 59.70 లక్షల కిలోల నెయ్యి సరఫరా చేసినట్లు అధికారికంగా లెక్కలు చూపింది. కానీ, మా వద్ద ఉన్న ఆధారాల ప్రకారం, అదే కంపెనీ 58 లక్షల కిలోలకు పైగా పామాయిల్, దానికి సంబంధించిన ప్లాంట్ బేస్డ్ ఉత్పత్తులను కొనుగోలు చేసింది. అంతేకాకుండా, సుమారు 1.70 లక్షల నుంచి 2 లక్షల కిలోల వరకు రసాయనాలను కూడా కొనుగోలు చేసినట్లు ఆన్ రికార్డ్ ఆధారాలున్నాయి. నెయ్యి సరఫరా చేస్తున్నామని చెప్పి, పామాయిల్, రసాయనాలు కొనుగోలు చేయడం వెనుక ఉన్న మతలబు ఏంటి? ఇది కల్తీ నెయ్యి కాదు, కల్తీ వనస్పతి, కల్తీ పామాయిల్" అని పవన్ వివరించారు.   ఈ కుంభకోణం కేవలం తిరుమలతోనే ఆగిపోలేదని, అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి కూడా ఇక్కడి నుంచి పంపిన లక్ష లడ్డూలు సైతం ఈ కల్తీ నెయ్యితో తయారు చేసినవేనని పవన్ ఆరోపించారు. దేశమంతా ఎంతో పవిత్రంగా జరుపుకున్న కార్యక్రమానికి సైతం కల్తీ లడ్డూలు పంపి హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వానికి దేవుడిపై, హిందూ సంప్రదాయాలపై పగ ఉందని, అందుకే ఇలాంటి




చర్యలకు పాల్పడ్డారని పవన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. "వీరికి ఏడుకొండల స్వామిపై ఎందుకో పగ. ఏడు కొండలు ఎందుకు, రెండు చాలు అన్న చరిత్ర వీరిది. వీరు వ్యక్తులపై, ప్రత్యర్థులపై కాదు, ఏకంగా భగవంతుడిపైనే పగబట్టారు. ఈ కుట్ర వెనుక ఉన్న వారి వారసత్వం, వారి పరంపర ఎలాంటిదో ప్రజలు గమనించాలి. అందుకే ఈ అంశాన్ని సరిదిద్ది, వాస్తవాలను బయటపెట్టాల్సిన అవసరం ఉంది" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ అక్రమాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన పరోక్షంగా హెచ్చరించారు. "గత ఐదేళ్లలో, అంటే 2019 నుంచి 2024 వరకు, రాష్ట్రంలో వైసీపీ పాలనలో హిందూ ధర్మానికి, దేవాలయాలకు తీరని అపచారాలు జరిగాయి. ఇవి చాలా సున్నితమైన అంశాలు. మత విశ్వాసాలతో ముడిపడి ఉన్న విషయాలపై ఆనాటి ప్రభుత్వ పెద్దలు చూపిన నిర్లక్ష్యం, వారి బాధ్యతారాహిత్యం ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఉదాహరణకు, రామతీర్థంలో సాక్షాత్తూ శ్రీరామచంద్రమూర్తి విగ్రహ శిరచ్ఛేదనం జరిగితే, దాన్ని ఎవరో ఆకతాయి చేసిన పనిగా తేల్చేశారు. పిఠాపురంలో దేవతా విగ్రహాలకు అశుద్ధం పూస్తే, దానిని ఎవరో పిచ్చోడి చర్యగా చిత్రీకరించి చేతులు దులుపుకున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ వారి ఆలయంలో వెండి సింహాలు మాయమైతే, 'అవి పోతే ఇంకొకటి కొంటాం, వాటితో ఏమైనా మేడలు, మిద్దెలు కడతామా?' అని అప్పటి మంత్రులు ఎంత నిర్లక్ష్యంగా మాట్లాడారో ప్రజలు మర్చిపోలేదు. ఇక అంతర్వేదిలో పవిత్రమైన రథం కాలిపోతే, దాన్ని మతిస్థిమితం లేని వ్యక్తి చేసిన పనిగా తేల్చేసి కేసును పక్కన పెట్టేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగినా, ఆనాటి ప్రభుత్వంలో ఒక్కరు కూడా బాధ్యతగా మాట్లాడటం గానీ, కఠిన చర్యలు తీసుకోవడం గానీ చేయలేదు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇలాంటి పాత విషయాలపై ఆరోపణలు, విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందాల్సిన అవసరం మాకేముంటుంది? మా దగ్గర స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి కాబట్టే ఈ విషయాలను ప్రస్తావిస్తున్నాం. జరిగిన వాస్తవాలు మాకు తెలిసి కూడా ప్రజలకు చెప్పకపోతే, భవిష్యత్తులో వారే మమ్మల్ని నిలదీస్తారు, 'మీకు తెలిసినా ఎందుకు మౌనంగా ఉన్నారు?' అని అడుగుతారు. అందుకే బయటకు వచ్చి మాట్లాడుతున్నాం. గత ఐదేళ్లలో హైందవ సంస్కృతి, మన ధర్మంపై వైసీపీ ప్రభుత్వం తరచుగా దాడులకు, అపవిత్ర కార్యాలకు తెగబడింది. అందుకే దీనిపై మాట్లాడాల్సిన, ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కనీసం జరిగిన తప్పులకు క్షమాపణ చెప్పాల్సింది పోయి, ఎదురు మాపైనే విమర్శలు చేస్తున్నారు. ఒకటే విషయాన్ని స్పష్టంగా చెప్తున్నాను... భగవంతుడి మీద పగ పెట్టుకున్నవాడు ఎవడైనా సరే సర్వనాశనం అయిపోతాడు. చరిత్రలో అలా బతికి బట్ట కట్టిన దాఖలాలు కూడా లేవు. ఈ విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలి" అని పవన్ తీవ్ర హెచ్చరికలు చేశారు.

## తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్నారు: ఢిల్లీలో వైసీపీ ఎంపీల మీడియా సమావేశం

మొదటి పేజి తరువాయి

సీబీఐ నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని వారు తెలిపారు. ఉండవల్లిలో కూటమి నేతలు చేసిన విమర్శలకు కౌంటర్‌గా గురువారం ఢిల్లీలో వైసీపీ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి మీడియా సమావేశం నిర్వహించారు. రాజకీయ ప్రయోజనాల కోసం భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారంటూ వచ్చిన ఆరోపణలపై సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరిపి, అందులో నిజం లేదని తేల్చిందని వైసీపీ నేతలు గుర్తుచేశారు. ఆ తర్వాత సీబీఐ కూడా అదే నిర్ధారణకు వచ్చిందని పేర్కొన్నారు. అయినా, కూటమి ప్రభుత్వం కావాలనే విషప్రచారం చేస్తూ, ఫ్లెక్సీలు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని వారు ఆరోపించారు.

ఏ ప్రమాణానికైనా సిద్ధం: వైవీ సుబ్బారెడ్డి

టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. తనపై చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని, ఎలాంటి పరీక్షకైనా తాను సిద్ధమని సవాల్ విసిరారు. "నేను టీటీడీ ఛైర్మన్‌గా ఎలాంటి అవినీతికి పాల్పడలేదు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే పనులు చేయలేదు. స్వామివారి సాక్షిగా ఏ ప్రమాణం చేయడానికైనా నేను రెడీ. అవసరమైతే దేవుడి ముందు సత్యశోధన (పాలిగ్రాఫ్)



పరీక్షకు కూడా సిద్ధంగా ఉన్నాను" అని ఆయన స్పష్టం చేశారు. నెయ్యి సరఫరాను పెంచేందుకే నిబంధనలు సవరించామని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడలేదని వివరించారు. వివాదాస్పదమైన 'బోలె బాబా' కంపెనీ సరఫరా నిబంధనల సవరణకు ముందే జరిగిందని, అది కూడా టీడీపీ హయాంలోనే మొదలైందని గుర్తుచేశారు. తనపై ఆరోపణలు ఎదుర్కొంటున్న చిన్న అప్పన్న తన పీఏ కాదని, కేవలం ఏపీ భవన్‌లో లైజన్ ఆఫీసర్ మాత్రమేనని ఆయన తేల్చిచెప్పారు.

దేవుడిని రాజకీయాలకు వాడుకుంటున్నారు: మిథున్ రెడ్డి

వైసీపీ లోక్‌సభా పక్ష నేత మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం పవిత్రమైన వెంకటేశ్వర స్వామిని కూడా వాడుకుంటున్నారని, ఇది ఘోరమైన తప్పని విమర్శించారు. "సిట్ నివేదిక చంద్రబాబు ఆరోపణలు అబద్ధమని తేల్చింది. దాన్ని జీర్ణించుకోలేక ఇప్పుడు మళ్లీ కొత్త కమిటీలు వేసి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి గారు వెంకటేశ్వర స్వామికి పరమ భక్తుడు. అలాంటి వ్యక్తిపై ఇలాంటి నీచమైన ఆరోపణలు చేయడం దుర్మార్గం" అని మిథున్ రెడ్డి అన్నారు.

వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఈ కుట్ర: గురుమూర్తి

తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ.. సీబీఐ, సిట్ నివేదికలు టీడీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివని, అందుకే ఆ నివేదికలను పక్కనపెట్టి మళ్లీ కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. "ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారు. గత జనవరి నుంచి టీటీడీ ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు" అని ఆరోపించారు.   తమ ప్రభుత్వ హయాంలో ఆరోపణలు రాగానే 'బోలె బాబా' కంపెనీని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టామని, కానీ ఇప్పుడు కావాలనే పాత విషయాలను తవ్వి తీస్తున్నారని విమర్శించారు. దేవుడితో రాజకీయాలు చేసేవారికి తగిన శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. దర్యాప్తు సంస్థల నివేదికలను గౌరవించి, అసత్య ప్రచారాలను వెంటనే ఆపాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ కోఆర్డినేటర్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు!

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల ప్రచార హడావిడితో రాజకీయం హీటెక్కింది. ఈ క్రమంలో గురువారం ఓ అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల కోసం కోఆర్డినేటర్ల జాబితాను టీపీసీసీ విడుదల చేసింది. అయితే అనూహ్యంగా ఈ జాబితాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పేర్లు కనిపించడం చర్చనీయాంశమైంది.  నిజామాబాద్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, ఇల్లందు మున్సిపాలిటీకి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, షాద్ నగర్ మున్సిపాలిటీకి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్లు టీపీసీసీ లిస్టులో దర్శనమిచ్చాయి. పైన చెప్పుకున్న ముగ్గురికి అనర్హత వివాదంలో స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం తెలిసిందే.  కారు గుర్తు మీద పార్టీ ఫిరాయించారని 10 మందిపై బీఆర్ఎస్ తెలంగాణ స్పీకర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వీళ్లలో ఇప్పటిదాకా కడియం శ్రీహరి, దానం నాగేందర్ తప్ప మిగతా 8 మందికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చిట్ ఇచ్చారు. వాళ్లు పార్టీ మారారు అనడానికి ఎలాంటి ఆధారాల్లేవని.. ఇంకా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారంటూ తీర్పు ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికలు సాధారణంగా పార్టీ గుర్తు మీద జరిగే ఎన్నికలు. ఈ తరుణంలో.. నెక్ట్స్ ఏం జరగనుందో చూడాలి.

## మరో రెండేళ్లలో కేసీఆర్ సీఎం అవుతారు...
## అప్పుడు మిగిలిన పనులు చేసుకుందాం: హరీశ్ రావు

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరో రెండేళ్లలో మరోసారి ముఖ్యమంత్రి అవుతారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేసుకుందామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు ఏమీ చేయరని విమర్శించారు. గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హరీశ్ రావు మాట్లాడుతూ, మనల్ని బాగా చూసుకునే వారికే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు పందులతో ఉన్న గజ్వేల్ ఆసుపత్రి కేసీఆర్ వచ్చాక ఎలా అయిందో అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చింది కానీ వాటిని అమలు చేయలేదని మండిపడ్డారు.

## మున్సిపల్ ఎన్నికలు.. బీజేపీ మేనిఫెస్టో విడుదల

తెలంగాణలో బీజేపీ మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జ్‌లు అశోక్ పర్ణామి, రేఖా శర్మతో కలిసి 'వికసిత్ తెలంగాణ.. బీజేపీ సంకల్ప పత్రం' పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ గెలిస్తే పెండింగ్ పనుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామని తెలిపారు. అవినీతిరహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని తెలిపారు. కబ్జాలపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## మోదీని చంద్రబాబు, బాలకృష్ణ ఇష్టానుసారం తిట్టారు: రోజా

మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ ఇంటిపై జరిగిన దాడిని ఆ పార్టీ మహిళా నేత, మాజీ మంత్రి రోజా ఖండించారు. ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ ఇంటికి రోజా వెళ్లారు. జోగి రమేశ్ ను, ఆయన కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. ఆయన ఇంటిని పరిశీలించారు. అనంతరం రోజా మీడియాతో మాట్లాడుతూ... జోగి రమేశ్, అంబటి రాంబాబు నివాసాలపై దాడుల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారని అన్నారు. వీరిని చూసుకునే టీడీపీ శ్రేణులు బరితెగించాయని మండిపడ్డారు. జోగి రమేశ్ కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం గత 18 నెలలుగా సాధిస్తోందని రోజా అన్నారు. గతంలో జోగి రమేశ్, ఆయన కుమారుడు, ఆయన భార్యపై కేసులు పెట్టారని మండిపడ్డారు. తిట్టిన ప్రతి ఒక్కరి ఇళ్లపై రాళ్లు రువ్వి, పెట్రోల్ పోసి తగలబెట్టాలనుకుంటున్నారని... ప్రధాని మోదీని చంద్రబాబు, బాలకృష్ణలు ఇష్టానుసారం తిట్టారని, వారి ఇళ్లను ఏం చేయాలని ప్రశ్నించారు.

## నేషనల్ మినిస్ట్రీట్యూట్ ను సందర్శించిన తెలంగాణ విద్యాలయం దక్షిణ ప్రాంగణం విద్యార్థులు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిజబిలిటీస్ (ఎన్ ఈ పి ఐ డి) ని తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణం సోషల్ వర్క్ విభాగం విద్యార్థులు గురువారం సందర్శించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా విద్యార్థులకు సంస్థ కార్యకలాపాలను తెలియజేయడానికి సందర్శించినట్లు అధ్యాపకురాలు డా.రాజేశ్వరి తెలిపారు. ఆ సంస్థ నిర్వాహకులు విద్యార్థులతో మాట్లాడుతూ..మేధోపరమైన వైకల్యాలున్న వ్యక్తుల కోసం ఈ సంస్థ పని చేస్తుందని, వైద్య సేవలు, ప్రత్యేక విద్య, ఆక్యుపేషనల్ థెరపీ, ఫిజియోథెరపీ, స్పీచ్ అండ్ ఆడియోలజీ మరియు హైడ్రోథెరపీ లాంటి సేవలను సంస్థ అందిస్తున్నట్లు వివరించారు. 18 ఏళ్లు పైబడిన వారికి వృత్తి విద్యా శిక్షణ, ఉద్యోగ అవకాశాల కల్పనపై దృష్టి పెడుతుందని, 0-6 ఏళ్ల లోపు పిల్లల్లో ఎదుగుదల లోపాలను గుర్తించి, తగిన చికిత్సలను ఈ సంస్థ అందిస్తుందని తెలిపారు. ఈ వైకల్య రంగంలో నిపుణులను తయారు చేయడం కోసం ప్రత్యేక కోర్సులను సైతం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పూర్తిగా భారతదేశ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. సోషల్ వర్క్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సంస్థ కార్యకలాపాల్లో పాలుపంచుకోవచ్చని, సోషల్ వర్క్ విద్యార్థుల ప్రాముఖ్యత ఈ రంగంలో అత్యవసరమని వివరించారు. సంస్థ ప్రాధాన్యత తీరు, సంస్థ నెలకొల్పిన వివరాలను డాక్టర్ గోపి, డాక్టర్ శ్రీనివాసులు, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు డా.యాలాద్రి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కమలం వికాసమే పట్టణాభివృద్ధికి దారి ఇంటింటి ప్రచారంలో బీజేపీ జోరు



**పరిగి. ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల ప్రచారం రోజురోజుకు ఊపందుకుంటున్న వేళ భారతీయ జనతా పార్టీ శ్రేణులు నస్కల్ ప్రాంతంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాయి. "సబ్ కా సాథ్ -- సబ్ కా వికాస్" నినాదంతో బీజేపీ నాయకులు ప్రజలను కలుసుకుని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. నస్కల్ 1వ వార్డు బీజేపీ బలపరిచిన అభ్యర్థి కోస్గి మాధవి మల్లేష్ మరియు 9వ వార్డు అభ్యర్థి మలె అక్షయ సాయి విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, అదే అభివృద్ధి వేగాన్ని పట్టణాల్లో కొనసాగించాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన సూచించారు. పట్టణాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, తాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం, పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడం, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను అభివృద్ధి చేయడం బీజేపీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన అందించేందుకు పార్టీ కట్టుబడి ఉందన్నారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగి ప్రతి వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

## మాజీ విద్యార్థి సంఘం నాయకులు బిఆర్ఎస్ లో చేరిక



**ఆలేరు ఫిబ్రవరి 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీకి చెందిన ఆలేరు మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ మాజీ మండల అధ్యక్షులు కుండే శివ శుక్రవారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గొంగిడి దంపతులు శివకు పార్టీ కండువా మెడలో వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఫిబ్రవరి 11 జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ మొగులగాని మల్లేశం, బహదూర్ పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ, నాయకులు కుండే సంపత్, తదితరులు పాల్గొన్నారు....

## పరిగిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం కాంగ్రెస్ దొంగ హామీలను ప్రజలు తిరస్కరిస్తారు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి. ఫిబ్రవరి 06.( అఖండ భూమి న్యూస్ ) :** పరిగి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిన దొంగ హామీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి మున్సిపల్ 18వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేష్ యాదవ్ తరఫున నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజల విశ్వాసాన్ని దోచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, అభివృద్ధి పనుల్లో జాప్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకెళ్లిందని, పరిగి ప్రాంతానికి కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చామని ఆయన గుర్తు చేశారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలులో బీఆర్ఎస్ పార్టీ చేసిన సేవలను ప్రజలు మరచిపోలేరని చెప్పారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా పరిగిలో ఎగరబోతుందని మహేష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 18వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి నరేష్ యాదవ్‌కు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ విజయమే పరిగి అభివృద్ధికి మార్గం చూపుతుందని ఆయన పేర్కొన్నారు.

## మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ జోరు ప్రచారం మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొనడం

### గడపగడపకు తిరిగి అభ్యర్థులకు మద్దతు కోరిన ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి



**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది. నేడు మున్సిపాలిటీ పరిధిలోని పలు డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కలిసి ఆయా వార్డుల్లో గడపగడపకు తిరిగి ప్రజలను కలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ప్రచారం సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హలీమా తస్నీం కు మద్దతుగా స్థానిక నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవేజ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, జడ్చర్ల మార్కెట్ డైరెక్టర్ ఖాజా పాషా, కాంగ్రెస్ నాయకుడు కె. అనంత కిషన్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## పాలమూరు విశ్వవిద్యాలయంలో మున్సిపల్ ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

### స్ట్రాంగ్‌రూములు, కౌంటింగ్ కేంద్రాలపై కలెక్టర్, సాధారణ పరిశీలకురాలి సమీక్ష



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 06. (అఖండ భూమి న్యూస్ ) :** జిల్లాలో ఈ నెల 11న నిర్వహించనున్న మున్సిపాలిటీల రెండో సాధారణ ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులు చర్యలు చేపట్టారు. ఎన్నికల అనంతరం ఈ నెల 13న నిర్వహించనున్న ఓట్ల లెక్కింపును దృష్టిలో ఉంచుకుని పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్‌రూమ్‌లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి శుక్రవారం సంయుక్తంగా పరిశీలించారు. పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలోని శారీరక విద్య విభాగం, క్రీడా సముదాయం భవనంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, దేవరకద్ర మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపును నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే విశ్వవిద్యాలయం సమీపంలోని ఫార్మాస్యూటికల్ కళాశాల భవనంలో భూత్పూర్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది సౌకర్యాలను అధికారులు సవివరంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లెక్కింపు ప్రక్రియలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. లెక్కింపుకు అవసరమైన సామగ్రి ముందుగానే సిద్ధంగా ఉంచాలని, కౌంటింగ్‌కు హాజరయ్యే ఉద్యోగులు, అభ్యర్థులు, ప్రతినిధులకు ఇబ్బందులు తలెత్తకుండా బారికేడ్లు, టేబుళ్లు, సీటింగ్ సదుపాయాలు సమగ్రంగా ఏర్పాటు చేయాలని సూచించారు. వద్ద భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, బ్యాలెట్ బాక్స్‌ల భద్రపరచడంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల లెక్కింపు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు శాఖల మధ్య సమన్వయం కీలకమని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ మురళీమోహన్ రెడ్డి, అర్బన్ తహసీల్దార్ ఘన్సీరాం, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ నైపుణ్యాలు జ్ఞాపకశక్తి పెంపుపై అవగాహన

### ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో వర్క్‌షాప్









**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** ఆధునిక కాలంలో విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో పోటీ పడాలంటే ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలతో పాటు జ్ఞాపకశక్తి అభివృద్ధి అత్యంత అవసరమని నిపుణులు అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ స్వయంప్రతిపత్తి కళాశాలలో అంతర్గత నాణ్యత హామీ కణం ఆధ్వర్యంలో "ఇంగ్లీష్ నైపుణ్యాలతో పాటు జ్ఞాపకశక్తిని ఎలా మెరుగుపరచుకోవాలి" అనే అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. అన్ని విభాగాల విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ కార్యక్రమం నూతన ఆవిష్కరణాత్మక మరియు సామర్థ్య వృద్ధి కార్యక్రమంలో భాగంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన ఆంగ్లయగ్నం స్పోకెన్ ఇంగ్లీష్ సంస్థ డైరెక్టర్ ఎ.ఎస్. రెడ్డి ముఖ్య వనరుల వ్యక్తిగా హాజరై విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. ఇంగ్లీష్ శిక్షణలో రెండు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన ఆయన ప్రేరణాత్మక ప్రసంగకర్తగా కూడా గుర్తింపు పొందారు. టి-శాట్ తదితర వేదికలపై విద్యార్థులకు ఉపయుక్తమైన ప్రసంగాలు అందిస్తూ విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞాపకశక్తి పెంపొందించుకోవడానికి సరైన పద్ధతులు, చదువుపై ఏకాగ్రత పెంచే మార్గాలు, సమయ నిర్వహణ, క్రమశిక్షణతో కూడిన రోజువారీ అలవాట్ల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఇంగ్లీష్ భాషను సులభంగా నేర్చుకునేందుకు రోజువారీ సంభాషణల్లో వినియోగించడం, పదసంపద పెంపు, శ్రవణం, పఠనం, రచన వంటి నైపుణ్యాలను సమన్వయం చేసుకోవాలని సూచించారు. జ్ఞాపకశక్తి అభివృద్ధి ద్వారా విద్యార్థులు విద్యా రంగంలోనే కాకుండా వ్యక్తిత్వ వికాసంలోనూ ముందుకు సాగగలరని తెలిపారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కార్యకలాపాల ద్వారా జ్ఞాపకశక్తి అభివృద్ధికి సంబంధించిన పద్ధతులు, ఇంగ్లీష్ భాషను సమర్థవంతంగా వినియోగించే సాంకేతికాలను శిక్షణగా అందించారు. ఈ వర్క్‌షాప్‌లో 200 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నిర్వహించిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. రాజేంద్రప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రపంచీకరణ నేపథ్యంలో పోటీ సామర్థ్యం పెంపొందించుకోవడానికి, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి మరియు వివిధ రంగాలలో రాణించడానికి ఇంగ్లీష్ కమ్యూనికేషన్ నైపుణ్యాలు కీలకమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అంతర్గత నాణ్యత హామీ కణం సమన్వయకర్త డా. జె. శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్య వృద్ధి కోసం ముఖ్యంగా జ్ఞాపకశక్తి, కమ్యూనికేషన్ నైపుణ్యాల అభివృద్ధి కోసం ఇటువంటి వర్క్‌షాప్‌లు నిర్వహించడం అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వర్క్‌షాప్ నిర్వహణలో ఐక్యూఏసీ సభ్యులు డా. పి. ఉషా, డా. ఎన్. మార్కండేయ మరియు వసంతి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## విద్యార్థుల్లో చదువుపై అవగాహన పెంపు

### "చదువుకో తెలంగాణ" పోస్టర్ ఆవిష్కరణ




**గండీడ్, ఫిబ్రవరి 06. (అఖండ భూమి న్యూస్ ) :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, విద్యతోనే మంచి భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. గండీడ్ మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో "చదువుకో తెలంగాణ -- బాగా చదవండి" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించడం, పరీక్షలకు సన్నద్ధం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత స్థానాలను అధిరోహించగలరని తెలిపారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ ప్రతిరోజూ చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రామ్ గోపాల్ నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు జీవితంలో కీలక దశలో ఉన్నారని, ఈ సమయంలో క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు అందిస్తున్న మార్గదర్శకాలను పాటిస్తూ విద్యార్థులు తమ లక్ష్యాల వైపు పయనించాలన్నారు. చదువుతో పాటు సద్గుణాలు, క్రమశిక్షణ కూడా విద్యార్థులకు ఎంతో అవసరమని వివరించారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుపై చైతన్యం కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా "చదువుకో తెలంగాణ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలపై భయం విడిచి ధైర్యంగా సిద్ధం కావాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. రాములు, రామచంద్ర రాథోడ్, ఇంతియాజ్ అహ్మద్, లక్ష్మణ్ పాల్గొన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ అభివృద్ధి ప్రతినిధులు అశోక్, రవి తదితరులు హాజరై విద్యార్థులకు చదువు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## 14వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ప్రభంజనం

### పుర పోరులో స్వతంత్రుల ప్రభావం


### మున్సిపల్ చైర్మన్ పదవిలో చీర్ల స్రవంతి కీలకం

### కుర్చీ గుర్తుపై ఓటు కోరుతున్న స్రవంతి





**మహబూబునగర్ / ఫిబ్రవరి 6 (అఖండ భూమి న్యూస్):** మున్సిపాలిటీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. మొత్తం 33 వార్డుల్లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. భారతీయ జనతా పార్టీ కూడా అన్ని వార్డుల్లో పోటీ చేస్తున్నప్పటికీ గెలుపు అవకాశాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థులు కీలకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. మున్సిపాలిటీలో చైర్మన్ పదవి సాధనకు అవసరమైన మెజార్టీ ఏ పార్టీకి సులభంగా లభించదనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో స్వతంత్ర అభ్యర్థుల మద్దతు అత్యంత కీలకంగా మారే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా వనపర్తి మున్సిపాలిటీలో 42 మంది స్వతంత్ర అభ్యర్థులు రంగంలోకి దిగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇందులో భాగంగా 14వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా కుర్చీ గుర్తుపై పోటీ చేస్తున్న చీర్ల స్రవంతి గెలుపు దిశగా దూసుకెళ్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఆమె ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నారని వార్డు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా సంక్షేమ పథకాల అమలులో విఫలమైందని, రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయం అందించలేదని, ఉద్యోగులకు జీతాలు సకాలంలో ఇవ్వలేదని స్రవంతి ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీల అమలు జరగకపోవడం ప్రజల్లో అసంతృప్తికి కారణమైందని ఆమె పేర్కొన్నారు. 14వ వార్డులో ప్రముఖ వ్యాపారవేత్త హీరో హోండా గోపాల్ కుటుంబానికి చెందిన కోడలు, చీర్ల రమేష్ సతీమణిగా స్రవంతి ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన నాయకురాలిగా ఎదిగారని స్థానికులు చెబుతున్నారు. రాజకీయ కుటుంబానికి చెందినప్పటికీ పదవుల కోసం కాకుండా ప్రజా సేవ కోసం పనిచేసే వ్యక్తిగా ఆమెకు మంచి పేరు ఉందని తెలిపారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుస్తున్న స్రవంతికి మహిళలు పసుపు, కుంకుమతో స్వాగతం పలుకుతూ మద్దతు తెలుపుతున్నారు. వార్డు అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి తాను కట్టుబడి ఉంటానని, గెలిస్తే ప్రజల మధ్యనే ఉండి పనిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కొంతమంది స్వార్థ రాజకీయాలతో ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేసినా ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్నానని స్రవంతి తెలిపారు. గతంలో ఎన్నో పార్టీలు హామీలు ఇచ్చి అమలు చేయలేదని, అందుకే ఈసారి స్వతంత్ర అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని ఆమె వార్డు ప్రజలను కోరుతున్నారు. 14వ వార్డులో కుర్చీ గుర్తుపై పోటీ చేస్తున్న స్రవంతి తిరుగులేని మెజార్టీతో గెలుస్తుందని స్థానిక ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.



## కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో ప్రఖ్యాతి పార్టీలకు షబ్బీర్ అలీ సవాల్

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** అభివృద్ధి అంటే పారిపోవడమా? ప్రత్యర్థులు, ప్రస్తుత ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్యేలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ శుక్రవారం సూటి ప్రశ్నలు వేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని 18, 41, 42, 43, 48, 49 వార్డుల్లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఉధృతమైన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, ప్రత్యర్థి పార్టీలపై విమర్శల బాణాలు ఎక్కు పెట్టారు. దమ్ముంటే సమాధానం చెప్పండి ఎమ్మెల్యేగా గెలిచిన ఈ రెండున్నర ఏళ్లలో కామారెడ్డికి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పి ఓట్లు అడిగే దమ్ముందా? ప్రజలు నిలదీస్తుంటే సమాధానం లేక తప్పించుకు తిరుగుతున్నారు. అభివృద్ధి అంటే ఏంటి? రోడ్లు వేయడం, డ్రైనేజీలు కట్టడం, నీటి సరఫరా చేయడం, పట్టణ పారిశుద్ధ్యం, స్ట్రీట్ లైట్లు వేయడం అభివృద్ధి కాదట! మరి ఇంకేది అభివృద్ధి? ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచి ప్రజలకు కనపడకుండా పారిపోవడమే మీ దృష్టిలో అభివృద్ధి నా మేము ఈ గడ్డపై చేసిన అభివృద్ధిని కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నాం. ఆ ధైర్యంతోనే ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నాం అని అన్నారు. అవినీతిపై సవాల్: "కరప్షన్ గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు. మీ గత చరిత్ర అంతా అవినీతిమయం. దాన్ని నిరూపించే బాధ్యత మాది అని అన్నారు. నిజాయితీకి నిలువుటద్దం: షబ్బీర్ అలీ గారి హామీ సాధ్యమైన పనులకి హామీ ఇస్తా , అమలు చేసి చూపిస్తా ఆయన అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన తర్వాత ఎవరైనా అవినీతికి పాల్పడితే, వెంటనే నా దృష్టికి తీసుకురండి. వారిని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద నిలబెట్టి, పార్టీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటానని ప్రజల సాక్షిగా మాట ఇస్తున్నాను అని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా అమలు చేస్తున్నాం అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. గృహ జ్యోతి ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్. ఇందిరమ్మ ఇండ్లు: ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి ?5 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు.కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. హస్తం గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి" అని షబ్బీర్ అలీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీలా ఓటర్లు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో నాలుగు మున్సిపల్ చైర్మన్ స్థానాలు కాంగ్రెస్‌కే మంత్రి శ్రీధర్ బాబు ధీమా

**తాండూర్, ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపల్ చైర్మన్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూర్ మున్సిపల్ పరిధిలోని పాత తాండూర్, గాంధీ చౌక్ ప్రాంతాల్లో నిర్వహించిన వీధి మూల సమావేశంలో ఆయన పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ధారాసింగ్ నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విద్యావంతులు, యువత, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు అవకాశాలు కల్పించారని తెలిపారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ బీసీ వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పాత తాండూర్‌ను ఆధునిక పట్టణంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి కుటుంబానికి కనీసం ఒక సంక్షేమ పథకం అందేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో విద్యుత్ చార్జీలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు వెల్లడించిన మంత్రి, త్వరలో మరిన్ని ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తామని తెలిపారు. అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు జారీ చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని మంత్రి ఆరోపించారు. తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ రాజకీయాల్లో ఎన్నడూ లేని విధంగా



సామాజిక న్యాయం పాటిస్తూ అభ్యర్థుల ఎంపిక చేపట్టినట్లు తెలిపారు. సాంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా కొత్తవారికి అవకాశం కల్పించామని పేర్కొన్నారు. తాండూర్ మున్సిపాలిటీలో రెండేళ్ల కాలంలో దాదాపు రూ.100 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. చిలుకవాగు, గొల్లచెరువు అభివృద్ధి పనులతో పాటు పాత తాండూర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించినట్లు వివరించారు. గత పాలకుల నిర్లక్ష్యంతో బ్రిడ్జి నిర్మాణంలో ప్రజలకు ఎక్కువ నష్టం జరిగే పరిస్థితి ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తక్కువ నష్టం జరిగేలా రూపకల్పనలో మార్పులు చేసినట్లు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వ పరంగా ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తాండూర్ పట్టణంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి కాగ్నా నది నుంచి నీటిని అందించే ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, తాండూర్ పట్టణంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల రూపంలో దాదాపు రూ.15 కోట్లు అందజేసినట్లు





తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా తీసుకెళ్లిందని, మళ్లీ అదే అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, పట్టణ నాయకులు, ఇంచార్జిలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు



**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో స్థానిక శాసన సభ్యుడు యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ, 6వ, 50వ, 51వ, 60వ డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులతో కలిసి మంత్రి పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించామని, పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహరహితులకు ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. మహిళల సాధికారతే లక్ష్యంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని వివరించారు. మహబూబ్‌నగర్ సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా పార్టీ కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులతో కలిసి ప్రచార కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. అలాగే ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్‌నగర్‌లోని ఏనుగొండ, అంబేద్కర్ చౌరస్తా, పాత పాలమూరు (1వ టౌన్) చౌరస్తా కూడళ్ల వద్ద నిర్వహించిన కార్నర్ సమావేశాల్లో మంత్రి పాల్గొన్నారు. 60వ డివిజన్ సహా అన్ని డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలను, పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్చెర్ల శాసన సభ్యుడు అనిరుధ్ రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్, డాక్టర్ రాజీవ్, మిథున్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు అధికార పార్టీలపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఘాటు విమర్శలు

**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీడీ గుట్ట, చిన్నదర్పల్లి, కిద్వాయ్‌పేట్, మొనప్పగుట్ట డివిజన్లలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలతో సమావేశమై నగర అభివృద్ధి పనులపై చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తయి ప్రారంభం కాకుండా నిలిచిపోయిన స్లాటర్ హౌస్‌ను పరిశీలించి, అభివృద్ధి పనులను ఉద్దేశపూర్వకంగా నిలిపివేశారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అనేక ప్రాజెక్టులను ప్రారంభించామని తెలిపారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌కు ఏమాత్రం తీసిపోకుండా మహబూబ్‌నగర్ ట్యాంక్‌బండ్‌ను అభివృద్ధి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశామని, కానీ రాజకీయ ద్వేషంతో ఆ పనులను నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాంక్‌బండ్ ప్రస్తుత పరిస్థితి చూసి తీవ్ర ఆవేదనకు గురయ్యానన్నారు. పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా బస్టాండ్ సమీపంలో ఆసుపత్రి ఏర్పాటు చేయాలని సూచించినప్పటికీ, ప్రజలకు దూరంగా నిర్మించాలని నిర్ణయించడం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన చర్య అని విమర్శించారు. హజ్ హౌస్, మార్కెట్ యార్డు, ట్యాంక్‌బండ్ అభివృద్ధి పనులు, కల్యాణ మండపాలు, మైనారిటీ గురుకులాల నిర్మాణాలను పూర్తి చేయాలని కోరితే అధికార పార్టీ నాయకులు అహంకార ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులు సూచనలు చేస్తే లోపాలను సరిదిద్దే బదులు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రాజకీయ ప్రయాణాన్ని ప్రస్తావిస్తూ, ఒక పార్టీ నుంచి మరో పార్టీకి మారుతూ ప్రజలకు చేసిన సేవలేమిటో వెల్లడించాలని సవాల్ విసిరారు. కాంట్రాక్టర్ల



బిల్లుల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, బిల్లులు చెల్లించేందుకు శాతం మేర డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. అవసరమైతే ఆధారాలతో సహా అన్ని విషయాలు ప్రజల ముందుకు తీసుకొస్తానని హెచ్చరించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య పైకి కనిపించని అవగాహనతో అభ్యర్థులను నిలబెట్టారని, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను పక్కన పెట్టి టికెట్లు విక్రయించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రజల మద్దతుతో ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ చేస్తుందని, ఎక్కువ స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రభుత్వంతో కోట్లాది రూపాయల నిధులు సమీకరించి నిలిచిపోయిన పనులను పూర్తి చేయడంతో పాటు కొత్త అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు వెళ్తామని, టికెట్ రాని వారికి భవిష్యత్తులో తగిన అవకాశాలు





కల్పిస్తామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోకవరంలో చత్రపతి శివాజీ మహారాజ్ మెమోరియల్ కబడ్డీ టోర్నమెంట్




**గోకవరం, ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో కంబాల స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ నుంచి 19వ తేదీ వరకు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ ప్రాంగణంలో చత్రపతి శివాజీ మహారాజ్ మెమోరియల్ కబడ్డీ టోర్నమెంట్ (సీజన్--2) ఘనంగా నిర్వహించనున్నారు. కబడ్డీ క్రీడను ప్రోత్సహించడం, యువతలోని ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే ఈ టోర్నమెంట్ ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో కాకినాడ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన జట్లు పాల్గొననున్నాయి. జిల్లాల స్థాయిలో క్రీడాకారులకు పోటీ వేదిక కల్పించాలనే ఉద్దేశంతో ఈ క్రీడా ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. టోర్నమెంట్‌లో పాల్గొనాలనుకునే జట్లకు ఎంట్రీ ఫీజుగా రూ.500 నిర్ణయించారు. ఈ నెల 10వ తేదీ వరకు ఎంట్రీలు స్వీకరించనున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులో ఎంట్రీ పూర్తి చేసుకోవాలని నిర్వాహకులు క్రీడాకారులకు సూచించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు ఆకర్షణీయమైన ట్రోఫీలతో పాటు నగదు బహుమతులు అందజేయనున్నారు. మొదటి బహుమతిగా రూ.50,000, రెండో బహుమతిగా రూ.40,000, మూడో బహుమతిగా రూ.30,000, నాలుగో బహుమతిగా రూ.20,000 నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే




టోర్నమెంట్‌లో పాల్గొనే ప్రతి జట్టుకూ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, యువతలో క్రీడాప్రతిభను పెంపొందించడమే లక్ష్యంగా ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడల్లో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. టోర్నమెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం మణిరత్నం (7793951307), అభి (9573190081), సాయి (9618797729)లను సంప్రదించవచ్చని తెలిపారు. ఎంట్రీ ఫీజు చెల్లించేందుకు ఫోన్ పే, గూగుల్ పే నెంబర్‌గా మణికంఠ (9640421054) అందుబాటులో ఉందని నిర్వాహకులు వెల్లడించారు.

## ముసురుమిల్లిలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల తనిఖీ





**రంపచోడవరం, ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం ముసురుమిల్లి పంచాయతీ పరిధిలోని ముసురుమిల్లి గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఎంపీటీసీ సభ్యుడు వంశి కుంజం తనిఖీ చేశారు. విద్యా, ఆరోగ్య సేవల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి విద్యాభ్యాస స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని పిల్లలను అడిగి నిర్ధారించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యకలాపాలు, హాజరు రిజిస్టర్లు, ఇతర రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం సరఫరా అందలేదని సమాచారం అందడంతో, వెంటనే ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌కు ఫోన్ ద్వారా తెలియజేసి, ఆలస్యం లేకుండా స్టాక్ పంపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నారుల పోషణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. తదుపరి గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రెయినేజీల్లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి, దోమల పెరుగుదలను అరికట్టేందుకు యాంటీ లార్వా మందు, బ్లీచింగ్ చల్లి పారిశుధ్య చర్యలు చేపట్టారు. ఈ చర్యలతో గ్రామంలో ఆరోగ్య భద్రత మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు బాలు రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రోషిణి, మహిళా పోలీస్ కృష్ణవేణి, ఎంఎల్‌హెచ్‌పీ ప్రవళిక, ఏఎన్ఎం షామిమ్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం జీసీసీ జిల్లా కార్యాలయ డ్రైవర్ అన్నిక వెంకటస్వామి మృతి



**రంపచోడవరం, ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం పట్టణంలోని గిరిజన సహకార సంస్థ జిల్లా కార్యాలయంలో ఒప్పంద ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న జిల్లా మేనేజర్ వాహన డ్రైవర్ అన్నిక వెంకటస్వామి (50) అనారోగ్య సమస్యతో మృతి చెందారు. గురువారం అర్ధరాత్రి 1 గంట 15 నిమిషాల సమయంలో రాజమండ్రిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అన్నిక వెంకటస్వామి గత 25 సంవత్సరాలుగా ఒప్పంద ప్రాతిపదికన గిరిజన సహకార సంస్థలో సేవలు అందించారు. విశాఖపట్నంలోని ప్రధాన కార్యాలయంలో సేవలు అందించడంతో పాటు మారేడుమిల్లి, రాజవొమ్మంగి, అడ్డతీగల వంటి పలు ప్రాంతాల్లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం రంపచోడవరం జిల్లా కార్యాలయంలో జిల్లా మేనేజర్ వాహన డ్రైవర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ వస్తున్నారు. సుదీర్ఘ కాలంగా సేవలందించిన వెంకటస్వామి విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసేవారని, సహోద్యోగులందరికీ సన్నిహితుడిగా ఉండేవారని జీసీసీ సిబ్బంది గుర్తుచేసుకున్నారు. ఆయన అకాల మరణం గిరిజన సహకార సంస్థ వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. వెంకటస్వామికి భార్య కమల, కుమారుడు జగదీష్ (జనసేన పార్టీ కార్యకర్త), కుమార్తె సాయి దుర్గ ఉన్నారు. ఆయన స్వగ్రామం గంగవరం మండలం రామవరం గ్రామంగా తెలిపారు. వెంకటస్వామి మృతి వార్త తెలుసుకున్న వెంటనే గిరిజన సహకార సంస్థ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు. అలాగే జనసేన పార్టీ వీరమహిళ నాయకురాలు పండా వరలక్ష్మి దంపతులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ శిక్షణ తరగతులకు హాజరైన నందికొట్కూరు బూత్ అబ్జర్వర్..!! జి. నాగముని...



**నందికొట్కూరు ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** విజయవాడ (మంగళగిరి) తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈబూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ శిక్షణ తరగతులకు నందికొట్కూరు బూత్ అబ్జర్వర్ జి.నాగముని హాజరవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బూత్ అబ్జర్వార్లకు శిక్షణ తరగతులు ప్రారంభించారు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయిలో వార్డు స్థాయిలో బలోపేతం చేయాలని ఉద్దేశంతో పార్టీ నిర్వహించిందని ఈ శిక్షణ తరగతులు బూత్ అబ్జర్వర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ శిక్షణ తరగతులు ద్వారా మేము ఎంతో నేర్చుకున్నాము అన్నారు. మేము కష్టపడి పని చేసి తెలుగుదేశం పార్టీ గెలిపి లక్ష్యంగా ధృడా నిశ్చయంతో పనిచేస్తామని అన్నారు. బూతు బూతు తిరిగి అక్కడున్న సమస్యలను తెలుసుకొని పార్టీ దృష్టికి తీసుకొని పోయి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. మన ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయుటకు మాకు ఎంతో సంతోషంగా ఉందని, పార్టీ మా సేవ గుర్తించి మాకు ఇచ్చిన బాధ్యతను పార్టీ గెలుపు కోసం మేము ఎల్లప్పుడూ కష్టపడి పని చేస్తామని అన్నారు. ఈ బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ కార్యక్రమం లో పార్వతమ్మ, పెరుగు. పురుషోత్తంరెడ్డి, శ్రీనివాసరావు, రమణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అన్న ప్రసాద వితరణకు లక్ష విస్తరాకుల విరాళం



**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ ఫిబ్రవరి,6:** శ్రీశైలం, ఫిబ్రవరి 8 నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భముగా శ్రీ భ్రమరాంబికా సేవా సమితి, చీరాల వారు అన్నప్రసాద వితరణ విభాగానికి లక్ష విస్తరాకులను విరాళంగా అందజేశారు. వీరు అన్నపూర్ణాభవనం నందు సహాయ కార్యనిర్వహణాధికారి, పర్యవేక్షకుల వీటిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈ విస్తరాకులను సమర్పించడం జరిగిందన్నారు. వీటి విలువ రూ. 3,00,000/- లకు పైగా ఉంటుందని దాతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో వీరు విస్తరాకులను అందజేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమములో భ్రమరాంబికా సేవా సమితి అధ్యక్షురాలు యం.వి. మహాలక్ష్మీ, పలువురు సేవా సమితి ప్రతినిధులు శివ సేవకులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందించేందుకు ఎప్పుడూ సిద్ధమే.



**జి.మాడుగుల, ఫిబ్రవరి 06.అఖండ భూమి జి.మాడుగుల:** గిరిజన ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని జి.మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కిషోర్, డాక్టర్ ఇందిరా తెలిపారు. విద్యార్థుల్లో వస్తున్న వివిధ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ప్రతిరోజూ జి.మాడుగుల పీహెచ్సీలో వైద్యులు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. వైద్యులు స్థానికంగానే ఉంటూ ప్రజలకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఒక వైద్యాధికారి గ్రామాల్లో వైద్య శిబిరాల నిర్వహణకు వెళ్లినప్పటికీ, మరో వైద్యుడు పీహెచ్సీలో ఓపీ నిర్వహిస్తూ సేవలందిస్తారని వివరించారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేదని స్పష్టం చేస్తూ, ప్రజలకు అవసరమైన సమయంలో తక్షణమే స్పందిస్తున్నామని తెలిపారు. అత్యంత క్రిటికల్ కేసులను మెరుగైన చికిత్స కోసం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు చెప్పారు. ప్రసవం నిమిత్తం పీహెచ్సీకి వచ్చే గర్భిణీ స్త్రీలకు అత్యవసరం ఉన్న సందర్భాలు తప్ప సాధ్యమైనంత వరకు స్థానికంగానే వైద్య సేవలు అందించి సురక్షిత ప్రసవాలు నిర్వహిస్తున్నామని వివరించారు. కొన్ని సందర్భాల్లో అత్యవసరంగా వైద్య శిబిరాలకు హాజరుకావాల్సి రావడం, జిల్లా కలెక్టర్ లేదా ఐటీడీఏ పీవో నిర్వహించే సమావేశాల్లో పాల్గొనాల్సి రావడం జరుగుతుందని తెలిపారు. అలాంటి వేళల్లో కూడా ఒక వైద్యుడు తప్పనిసరిగా పీహెచ్సీలో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని, ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ వెల్లడించారు.

అఖండ భూమి

శనివారం 07-02-2026

# టీ నర్సాపురం మండలంలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమం



**అకౌంట్ భూమి న్యూస్ (ఏలూరు జిల్లా ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ టీ నర్సాపురం మండలం తెడ్లం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమం పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రాజముద్రలతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను అర్హులైన రైతులకు పంపిణీ చేశారు.

# నాతవరం మండలంలో ఘనంగా అడవిరాజుల బాబు పండగలు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలంఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో శ్రీ శ్రీ శ్రీ అడవిరాజులు బాబు పండగలు ఘనంగా నిర్వహించారు శుక్రవారం నాతవరం గుమ్మడికొండ మర్రిపాలెం వెన్నలపాలెం చెర్లోపాలెం జిల్లేడు పూడి తదితరు గ్రామాల్లో అడగరాజుల బాబు పండగలు భక్తులు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు భక్తులు స్వామివారి ముక్కులు చెల్లించుకొని స్వామివారి ప్రసాదం స్వీకరించి అనంతరం అడవి రాజులు బాబు ఊరేగింపులో పాల్గొని సాంస్కృత ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గెలిపించారు

# అడవి రాజులు బాబుని దర్శించుకున్న నాతవరం తాసిల్దార్ చందన రేఖ




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 6 అఖండభూమి న్యూస్:** అనకాపల్లి జిల్లా నాతవరం మండల తాసిల్దారుగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ఓ చందన రేఖ అనంతరం నాతవరం మండలంలో ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీ శ్రీ శ్రీ అడవి రాజులు బాబు నాతవరం గ్రామంలో వెలసిన శెట్టి వారి వనములో ఆమె అడవి రాజులు బాబుని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# గొబ్బూరులో "మీ భూమి--మీ హక్కు"కార్యక్రమం.



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం నాడు పెద్దారవీడు మండలం, గొబ్బూరు గ్రామ సచివాలయం వద్ద ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రైతులకు ఇచ్చిన పాసు పుస్తకాలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన ఫోటో వేసుకుని, ప్రభుత్వ పథకాలను తన వ్యక్తిగత ప్రచారానికి వాడుకున్నారని విమర్శించారు. కానీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రైతుల హక్కును గౌరవిస్తూ,ప్రభుత్వ రాజముద్రతో పాసు పుస్తకాలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోబ్బూరు మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి,సీనియర్ నాయకులు, గొబ్బూరు గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాతవరం తాసిల్దారిగా బాధ్యతలు చేపట్టిన చందన రేఖ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల తాసిల్దారిగా ఓ చందన రేఖ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఆమె సివిల్ సప్లై డీటీగా పనిచేస్తూ తాసిల్దారుగా పదోన్నతి పై ఎక్కడకు బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాతవరం మండలంలో రెవెన్యూ పరమైన అన్ని సమస్యలను వేగవంతంగా పరిష్కారం చేసేందుకు నా వంతు నేను గృహ చేస్తానని చెప్పారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ని వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది తదితరులు కలసి ఆమెను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

# ఎస్సీ కమిషన్ మెంబర్ సభ్యులుపాకనాటిగౌతమ్ రాజుకు పలు సమస్యలపై వినతి పత్రం అందించిన అంబేద్కర్ కాలనీ యూత్



**త్రిపురాంతకం ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు అయినటువంటి డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజు ని కలిసిశుక్రవారం అంబేద్కర్ యూత్ అందరూ అంబేద్కర్ ఆడిటోరియం గురించి స్మశానానికి సంబంధించిన రోడ్డు గురించి సైడ్ వాళ్ల గురించి మాట్లాడటం జరిగింది విషయంపై డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజు సానుకూలంగా స్పందించి త్వరలో మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అంబేద్కర్ యూత్ తరపున గౌతమ్ రాజు కి ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొందలపాటి చిన్న వెంకటస్వామి కర్ణమాల రాజేంద్ర పాల్ తప్పెట్ల పెద్ద జ్ఞానయ్య మాలపాటి సుందర్ బాబు మెరుగుమల్లి బాబు బందలపాటి మరియదాసు బొందలపాటి జోసెఫ్ నేల బుజ్జి పాటిబండ్ల కోటి రామచంద్ర అంజయ్య ఎల్లంపల్లి కోటి సాతులూరి సన్నీ కొట్టుముక్కల అనంతరావు మరియదాసు తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తను పరమార్శించిన తాటిపర్తి.



**దోర్నాల,ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండలం వై.చర్లోపల్లిలో టీడీపీ నాయకుల దాడిలో గాయపడి దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వైస్సార్సీపీ కార్యకర్త జంగాల హనుమంత్ ను యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పరమార్శించి,వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.స్థానిక నాయకులు,మరియు వారి కుటుంబ సభ్యులను అడిగి దాడికి గల కారణాలు తెలుసుకున్నారు.అయన మాట్లాడుతూ దాడికి పాల్పడిన టీడీపీ వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి పోలీస్ ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా డిమాండ్ చేశారు.తమ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదంటూ,కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పుదుచ్చేరిలో శాసనసభ్యులు గొల్లపల్లిని కలిసిన సర్వణన్



**యానాం ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** పుదుచ్చేరి మరియు యానాం ప్రాంతాలలో గత 20 ఏండ్లుగా ప్రజాపనుల శాఖలో పనిచేస్తున్న ఎఫ్.టి.సి ఎల్.ఆర్ లని ఎం.టి. ఎస్ ఉద్యోగులుగా పదోన్నతి చేయాలని మరియు వోచర్ పేమెంట్ ఉద్యోగులకి ఇప్పుడు ఇస్తున్న 18 వేలరూపాయలు జీతాన్ని 28 వేలు రూపాయలు చేసేలా ప్రభుత్వం కృషి చేయాలని గతకొన్ని రోజులుగా శాంతియుత పోరాటం చేస్తున్నారని,ఆ ఉద్యోగుల సంఘం నాయకుడు సర్వణన్ శుక్రవారం పుదుచ్చేరి లో యానాం శాసన సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారియొక్క సమస్యలను తెలిపగా సానుకూలంగా స్పందించిన శాసనసభ్యులపల్లి యానాం ప్రజాపనులశాఖలో పనిచేస్తున్న వారికి నా సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయని, ఫిబ్రవరి 12 తేదీన నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశంలో కూడా ఈప్రస్తావన వ్యక్తం చేస్తానని గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కళ్యాణ సుందరం తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అర్జీలపై స్పందించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్

**రంపచోడవరం, ఫిబ్రవరి 06;(అఖండ భూమి న్యూస్)** పోలవరం జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి విజయవాడలోని కమిషన్ కార్యాలయంలో గిరిజనులకు సంబంధించిన పలు సమస్యలపై అర్జీలను స్వీకరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులు తమ సమస్యలను నేరుగా చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.

**గిరిజనుల సమస్యలపై అర్జీలు**

ఈ సందర్భంగా గిరిజనులకు జరుగుతున్న అవినీతి, ఉద్యోగ రంగంలో ఎదురవుతున్న ఇబ్బందులపై పలువురు అర్జీదారులు వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న గిరిజన ఉద్యోగులను అన్యాయంగా తొలగిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉద్యోగ భద్రతపై ఆందోళన**

గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల అనేక కుటుంబాలు తీవ్ర ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అర్జీదారులు తెలిపారు. ఉద్యోగాలు కోల్పోవడంతో జీవనాధారం దెబ్బతింటోందని వారు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు.

**భూ సమస్యలపై విచారణకు ఆదేశాలు**




గ్రామ, మండల, నగర ప్రాంతాల నుంచి భూ సమస్యలకు సంబంధించి అధిక సంఖ్యలో అర్జీలు రావడంతో, సంబంధిత బాధితులను విజయవాడకు పిలిపించి విచారణ చేపట్టాలని చైర్మన్ ఆదేశించారు. అదే విధంగా ఆయా మండలాలకు చెందిన అధికారులు కూడా విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

**న్యాయపరమైన పరిష్కారానికి భరోసా**

బాధితులు మరియు అధికారుల వాదనలు పూర్తిగా విన్న అనంతరం, సమస్యలను న్యాయపరంగా పరిష్కరించే చర్యలు తీసుకుంటామని చైర్మన్ భరోసా ఇచ్చారు. ప్రతి అర్జీని గంభీరంగా పరిశీలించి చట్టబద్ధమైన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.

**గిరిజన హక్కుల పరిరక్షణపై స్పష్టత**

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గిరిజనుల హక్కులను కాపాడటం రాష్ట్ర ఎస్టీ కమిషన్ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. గిరిజనులకు జరిగే అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని వెల్లడించారు.

**త్వరిత న్యాయానికి ప్రత్యేక చర్యలు**

గిరిజనులకు త్వరితగతిన న్యాయం అందేలా సంబంధిత న్యాయ అధికారులతో సమావేశం నిర్వహించాలని, ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని చైర్మన్ సూచించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు కమిషన్ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

**తక్షణ నిర్ణయాలకు హామీ**

అర్జీదారుల సమస్యలపై స్పందించిన చైర్మన్, గిరిజనులకు ఎదురవుతున్న వివిధ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వారికి మేలు జరిగే విధంగా తక్షణ నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# నాబార్డు వాటర్‌షెడ్ మరియు పలు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి







**డోన్ ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి 06(అఖండభూమి న్యూస్):** సుస్థిర సహజ వనరుల నిర్వహణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర జీవనోపాధుల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా నాబార్డు ఆర్థిక సహకారంతో, ఎస్ఆర్ఈడీ (రా=జుణ) సంస్థ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం ప్యాపిలి మండలం ఎస్. రంగాపురం గ్రామంలో చేపట్టనున్న వాటర్‌షెడ్ ప్రాజెక్టు పనులకు సంబంధించి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు సూర్యప్రకాశ్ రెడ్డి గారితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.భూమి పూజ అనంతరం శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ మరియు డీడీఎం నాబార్డు కలిసి ప్రాజెక్టు పరిధిలోని సీబీపీ (జద్రూ) రిడ్జ్ ప్రాంతంలో చేపట్టనున్న వాటర్‌షెడ్ పనులను జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ పనుల ద్వారా మట్టి సంరక్షణ, నీటి నిల్వ సామర్థ్య పెంపు, భూసార అభివృద్ధికి సంబంధించిన క్షేత్రస్థాయి చర్యలకు శ్రీకారం చుట్టినట్లయిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే కలచట్ల వాటర్‌షెడ్ పరిధిలో సామాజిక మరియు జీవనోపాధి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి, విద్యకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటినట్లు చెప్పారు. అదే విధంగా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) లబ్ధిదారులకు జీవనోపాధి సహాయ చెక్కులు పంపిణీ చేసి, గ్రామీణ కుటుంబాల ఆదాయ వనరులు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.జీవనోపాధి మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా, ఉద్యానవన శాఖతో సమన్వయంతో కలచట్ల వాటర్‌షెడ్ లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ కూరగాయల విక్రయ యంత్రాలను పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. ఇవి విలువ ఆధారిత వ్యాపారాన్ని ప్రోత్సహించడంతో పాటు, శుభ్రమైన శక్తి వినియోగం ద్వారా చిన్న వ్యాపారులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించి, వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు డ్రిప్ ఇరిగేషన్ కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. దీని వల్ల సాగునీటి సమర్థ వినియోగంతో పాటు పంట దిగుబడులు మెరుగుపడనున్నాయని అన్నారు. అదేవిధంగా సౌరశక్తితో పనిచేసే ఆటోమేటిక్ బయో-రిసోర్స్ సెంటర్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా సహజ వ్యవసాయానికి అవసరమైన కషాయాల తయారీ జరగడంతో పాటు, రైతుల్లో సహజ మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రచారానికి ఇది కీలక కేంద్రంగా నిలవనుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొబైల్ డ్రిప్ ఇరిగేషన్ విధానం, డ్రోన్ ద్వారా పిచికారీ చేసే విధానాల ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తంగా ఈ కార్యక్రమం వాటర్‌షెడ్ అభివృద్ధి, జీవనోపాధుల మెరుగుదల, సహజ వ్యవసాయం వంటి అంశాలపై అన్ని శాఖల సమన్వయంతో అమలవుతుందని కలెక్టర్ అన్నారు.

# వెలుగొండను అవినీతిమయం చెయ్యొద్దు. తాటిపర్తి.

**ఎర్రగొండపాలెం ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** వెలిగొండ పై విషపు రాతలు విషపు మాటలు మాట్లాడవద్దని వెలుగొండ మొత్తం దివంగత వైయస్సార్ ప్రస్తుతం వైయస్ జగన్ హయాంలోనే జరిగిందని శాసనసభ్యులు తాడిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిడ్డనిచ్చిన మామకు వెన్నుపోటు జన్మనిచ్చిన సీమకు వెన్నుపోటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రమే దక్కుతుందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి మరణ శాసనం రాసిన ఘనత ప్రస్తుత ముఖ్యమంత్రి కి మాత్రమే దక్కిందని ఆయన అన్నారు. జన్మనిచ్చిన తల్లికి ఎలాగు న్యాయం చేయలేదని కనీసం ఐదు మార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించావ ని కానీ రాష్ట్ర ప్రజలకు నువ్వు పుట్టిన గడ్డకు ఏమి న్యాయం చేశావని ఆయన ప్రశ్నించారు. నీకు ప్రజలపై జాలి దయ బాధ్యతలు లేవని కేవలం నీకు కావాల్సింది రాజకీయ కుర్చీ మాత్రమే అన్నారు. పోతిరెడ్డిపాడు విషయం తాను ప్రశ్నించనని కేవలం పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు విషయం మాత్రమే ప్రశ్నిస్తున్నానని అసలు వెలుగొండ ప్రాజెక్టు ఎవరి సమయంలో జరిగిందా అనే ఆలోచన ఉందా లేదా అంటూ ఆయన అన్నారు. ఆరుసార్లు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి ఉన్నారని ఏనాడైనా వెలుగొండకు నిధులు మంజూరు చేశారా అంటూ అని అన్నా రు. రాష్ట్ర ప్రజలపై మీకు ముఖ్యంగా మీరు పుట్టిన రాయలసీమ ప్రాంతానికి న్యాయం చేయాలంటే మీ శిష్యుడైన తెలంగాణ ముఖ్యమంత్రి కి ఎందుకు దాసోహమయ్యారంటూ ఆయన అన్నారు. 841 అడుగులు ఉంటేనే తప్ప నీరు రాదని తరలించవద్దని ఆదేశాలు జారీ చేసిన వారు ఎవరు అంటూ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలలో వెలుగొండ



ప్రాజెక్టుపై కృషిచేసిన ఏకైక నాయకులు దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ తదనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు.. 1984లో డీపీఆర్ నుండి 2004 వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వం టిడిపి మాత్రమేనని కానీ ఏడాడైనా రాష్ట్ర ప్రజల ఉన్నతికి వెలిగొండ ప్రాజెక్టుకు కృషి చేసిన వారు ఎవరైనా ఉన్నారా వాటి విషయాలు పత్రికంగా తెలియజేయాలని ఆయన అన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు ఉరివేసింది కేవలం చంద్రబాబు ప్రభుత్వం మాత్రమే అని ఏనాడైనా వారు కనీసం వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేశారా అంటూ ఆయన ప్రశ్నించారు. నుండి 19 వరకు శనివారం 12 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాయలసీమ ప్రాంతానికి ముఖ్యంగా పశ్చిమ ప్రాంతానికి కేటాయింపులు ఎలా చేశారు ఏ విధంగా ఉన్నాయో తెలియజేయాలని ఆయన కోరారు దశాబ్దాల పాటు అత్యధికంగా పరిపాలన కొనసాగించిన తెలుగుదేశం పార్టీ రూపాయి బిళ్ళ కూడా వెలిగొండ ప్రాజెక్టుకు అభివృద్ధికి నిధులు మంజూరు చేయలేదని కేవలం దివంగత వైయస్సార్ తదనంతరం జగన్ మాత్రమే నిధులు మంజూరు చేసిన విషయం రెండు రాష్ట్రాల ప్రజలకు విద్యుత్మే అన్నారు. పార్టీలు ఏవైనా కావచ్చు న్యాయబద్ధంగా బాధ్యతలు నిర్వహించాలని అలా కాక ఇలా మాట్లాడడం నైతికత కాదన్నారు. వెలిగొండ నల్లమల సాగర్ నీటి నిల్వ ప్రాంతం 43 టీఎంసీలు కెపాసిటీ ఉంటే గుండ ప్రాజెక్టు విషయంలో ఏనాడైనా కట్టెదు మట్టి తీశారా అంటారని ప్రశ్నించారు జాతికి అంకితం చేసిన ప్రాజెక్టు విషయమై రెండు సంవత్సరాల నుండి అసత్య ప్రచారాలు నిర్వహిస్తున్నారని అసలు టన్నెల్ టు లో ఫెడరల్ కెనాల్ లో చిన్న చిన్న పనులకు 20 నెలలుగా పనులను సాగిస్తున్నారు అని ఆయన తెలిపారు. కేవలం రెండు కిలోమీటర్ల మాత్రమే లైనింగ్ పనులు నిర్వహిస్తూ కోర్టులో ఉన్న కేసులను పరిష్కరించకుండా నిలిచిన యంత్రాన్ని తొలగించకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా నైతికత లేని రాజకీయాలు నిర్వహిస్తున్న ఏకైక ప్రభుత్వం ఏకైక నాయకుడు మీరు మాత్రమే అన్నారు. వెలుగొండకు తీవ్రంగా ద్రోహం చేసింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మాత్రమే అన్నారు. నేటికీ ఆర్అర్ ప్యాకేజీ ఇవ్వలేదని పునరావాస కాలనీలో ప్రజలకు న్యాయం చేకూర్చలేదని ఆయన అన్నారు. నిజంగా ఈ ప్రాంత నాయకులకు అధికారులకు వెలుగొండ ప్రాజెక్టుపై శ్రద్ధ ఉంటే టీవీ కెనాల్ పై పలుమార్లు ప్రజానీకం పోరాటాలు చేసి ఉన్నారని కానీ నేటికీ స్థల పరిశీలన చేయలేదంటే ఈ ప్రాంత ప్రజలపై మీకున్న అభిమానం ఏమిటో అర్థమవుతుందన్నారు. రాజకీయాలు చేయండి కానీ ఇబ్బంది లేదు ప్రజలను మోసం చేయవద్దంటూ ఆయన కోరారు. వెలుగొండ ప్రాజెక్టు అనేది టిడిపి పుట్టుక ముందే ప్రారంభమైందని దివంగత పూలసబ్బయ్య ఈ ప్రాంత ప్రజల కోసమే పోరాటాలు చేసి ఉన్నారని గ్రహిస్తే అర్థం అవుతుందని ఇదే పద్ధతి కొనసాగిస్తే ఈ ప్రాంత ప్రజలు ఎవరూ కూడా వారికి తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

# యర్రగొండపాలెం ఏరియా వైద్యశాలలో విచారణ చేపట్టిన పాకనాటి గౌతమ్ రాజు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో గత మూడు సంవత్సరాల నుండి పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్న బుజ్జి,సుమలత అనే ఇద్దరు మహిళలు తమను విధుల నుండి అర్ధాంతరంగా తొలగించారని,పనీ చేసిన సమయంలో జీతాలు కూడా ఇవ్వకుండా తమకు అన్యాయం చేసారని వైద్యశాల యాజమాన్యంపై ఈ నెల 3వ తేదీన రాష్ట్ర ఎస్సి కమిషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సి కమిషన్ సభ్యుడు పాకనాటి గౌతమ్ రాజు శుక్రవారం వైద్యశాలలో విచారణ చేపట్టారు.వైద్యశాల సూపరిడింటెంట్ డాక్టర్ దేవర యదిద్యను అడిగి తెలుసుకున్నారు. బాధితులతో మాట్లాడి వారి నుండి స్టేట్మెంట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా గౌతమ్ రాజు మాట్లాడుతూ బాధిత మహిళలకు జరిగిన అన్యాయాన్ని పూర్తి స్థాయిలో లిఖితపూర్వకంగా వివరణ తీసుకున్నామని చెప్పారు. ఈ విషయాన్ని ఎస్సి కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకొని వెళ్లి బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముందుగా వైద్యశాలను సందర్శించారు.వైద్యశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మ నాయక్,డిప్యూటీ డి యం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాసరావు,తహసీల్దార్ మంజునాద్ రెడ్డి,జనసేన నాయకులు ఆకుల రమేష్,ఖలిల్,ఇలియజ్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు



**శ్రీశైలం ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీ అ ం క ా ళ ్ వ ం ్ మ ా ర ి క ి దేవస్థానంసేవగా,సర్కారిసేవగా ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# డాక్టర్ కొమ్మినేని వీర శంకరరావు ను ఘనంగా సత్కరించుకున్న ఆర్ఎంపీ - పీఎంపీ అసోసియేషన్ సభ్యులు

ఎంతో విలువైన వైద్య సేవలను అందించి ఈ ప్రాంత ప్రజల నమ్మకాన్ని , ప్రేమ అభిమానాలను డాక్టర్ కొమ్మినేని చూరగొన్నారని కొనియాడిన... గ్రామీణ వైద్యులు

ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందజేస్తున్నాం : డాక్టర్ మక్కెన





**చిలకలూరిపేట ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అత్యాధునిక వసతులు తో మెరుగైన వైద్యం అందిస్తున్నామని హాస్పిటల్ అధినేత డాక్టర్ కొమ్మినేని వీర శంకర్ రావు తెలిపారు. శుక్రవారం నాడు పట్టణంలోని స్థానిక శ్రీపాద రెసిడెన్సీ హాల్లో ఆర్.ఎమ్.పి.ఁ పి.ఎమ్.పి. కమ్యూనిటీ పారా మెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో

**ముఖ్య అతిథులుగా కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ అధినేత,**

ప్రతిష్టాత్మక టైమ్స్ అఫ్ ఇండియా అవార్డు గ్రహీత డాక్టర్లు కొమ్మినేని వీర శంకరరావు, డాక్టర్ మక్కెన వంశీ కృష్ణ, డాక్టర్ కొమ్మినేని రేష్మ,డాక్టర్ దొంతినేని కృష్ణ చైతన్య, డాక్టర్ నవీన్ కృష్ణ, డాక్టర్ ప్రదీప్, శ్రీకాంత్,లీలా నవీన్ లు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అర్.ఎంపీ.పీఎంపీ కమ్యూనిటీ పారా మెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ముందుగా 4 దశాబ్దాలుగా వైద్య రంగంలో విశిష్టమైన సేవలు అందించి టైమ్స్ అఫ్ ఇండియా అవార్డు అందుకున్న కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కొమ్మినేని వీర శంకరరావు ని అర్.ఎంపీ.పీ ఎంపీ. సభ్యులు నిలుచొని చపట్లతో

**అభినందనలు తెలియజేశారు,**

అనంతరం వారు మాట్లాడుతూ డబ్బుకు విలువ ఇవ్వకుండా 4దశాబ్దాలకు పైబడి ఈ చుట్టు పక్కల ప్రాంత ప్రజలకు ఎంతో విలువైన వైద్య సేవలను డాక్టర్ కొమ్మినేని అందించి ఈ ప్రాంత ప్రజల ప్రేమ అభిమానాలు చూరగొన్నారని కొనియాడారు,గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న అర్.ఎంపీ. పి ఎంపీ లకు కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచితంగా వైద్యం అందిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న వివిధ రకాల జబ్బులను ,వైర్యల ఫీవర్లు తదితర అంశాలను వారి దృష్టికి తీసుకొచ్చి సూచనలు సలహాలను ఇవ్వాలని కోరారు, ఈ సందర్భంగా డాక్టర్ మక్కెన వంశీ కృష్ణ, డాక్టర్ కొమ్మినేని రేష్మ,డాక్టర్ దొంతినేని కృష్ణ చైతన్య, డాక్టర్ నవీన్ కృష్ణ, డాక్టర్ ప్రదీప్, శ్రీకాంత్,లీలా నవీన్ లు మాట్లాడి వారి అనుమానాలను నివృత్తి చేశారు,



**కొమ్మినేని కి ఘన సన్మానం...**

వైద్య రంగంలో విశిష్టమైన సేవలు అందించి టైమ్స్ అఫ్ ఇండియా అవార్డు అందుకున్న చిలకలూరిపేటకు చెందిన కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ హిస్పిటల్ అధినేత డాక్టర్ కొమ్మినేని వీర శంకర రావు ను , అర్.ఎంపీ.పీఎంపీ కమ్యూనిటీ పారా మెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రముఖ వైద్యులతో కలిసి ఘనంగా సత్కరించారు. శంకరరావు కు ప్రతిష్టాత్మక టైమ్స్ అఫ్ ఇండియా అవార్డు రావడం చిలకలూరిపేట కే గర్వ కారణం అని అన్నారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వీర శంకరరావు మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోనే అత్యాధునిక వసతులతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్ కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అని ,తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చిలకలూరిపేట ప్రజలుకు అందిస్తున్న మని పేర్కొన్నారు. వైద్యశాల నందు ఎన్టీఆర్ వైద్య సేవ అందుబాటులో ఉందని, పేద రోగులకు ఈ పథకం ఉపయోగ పడుతుందని వివరించారు.సిటీ స్కాన్, ఐ.సి.యు, అంబులెన్స్ సదుపాయాలు, సీరియస్ కేసులు కొరకు ఇంటి వద్దకే చికిత్స మొదలు పెట్టె విధంగా అంబులెన్స్ ను పంపిస్తామని తెలిపారు.పట్టణ మరియ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సహాయం అందిస్తున్న అర్.ఎంపీ లు. పి.ఎంపీ లు.సీరియస్ కండిషన్ ఉన్న పేషెంట్ కు తొలి గంట వైద్యం అనేది గోల్డెన్ అవర్స్ లాంటివని ఆ సమయంలో సరైన చికిత్సను అందిస్తే వారి ప్రాణాలు కాపాడ గలుతామని ఈ విషయం మనం గుర్తు ఉంచుకోవాలని సూచనలు చేశారు రోగులు వైద్యుడిని దైవంగా భావిస్తారని మనం వారిపట్ల వారు ఆరోగ్యం పట్ల బాధ్యతగా జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు ,ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి. పిఎంపి. అసోసియేషన్ అధ్యక్షుడు అల్లడి మాధవ్, ఉపాధ్యక్షుడు రాజు, కార్యదర్శి అన్నపురెడ్డి శ్రీను, ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి తిరుపతి రావు, ట్రెజరర్ అన్నపురెడ్డి సుదర్శన్, గౌరవ సలహా దారులు అల్లడి అదిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇర్రిపాకలో కన్నుల పండుగగా జరగనున్న కళ్యాణ మహోత్సవాలు

కళ్యాణ ఏర్పాట్లలో నిమగ్నమైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

హాజరై భక్తులు కనులారా తిలకించాలని ఎమ్మెల్యే నెహ్రూ పిలుపు

**ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఈ నెల 7 ,8 ,9 తేదీలలో జరప తల పెట్టిన దైవ కార్యక్రమాల్లో భాగంగా నేటి నుండి అనగా శనివారం సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణం,ఆదివారం ఉదయం సామూహిక సత్యదేవుని వ్రతాలు,సాయంత్రం 6:00 నుండి శ్రీ సత్యదేవుని కళ్యాణం,సోమవారం సాయంత్రం 6:00 నుండి శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి మహోత్సవములకు భక్తులు భారీగా హాజరై కనులారా తిలకించాలని జగ్గంపేట శాసనసభ్యులు,టిటిడి బోర్డు మెంబెర్ జ్యోతుల నెహ్రూ యావన్మంది భక్తులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తన స్వగ్రామైన ఇర్రిపాకలో ఏలేరు నది తీరాన సుమారు 8 ఎకరాల ప్రాంగణంలో స్వామి వార్ల దివ్య కళ్యాణానికి



ప్రసిద్ధ వేదపండితులు వస్తున్నారని,ఈ కళ్యాణ కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు.మొదటి రోజు శ్రీ శ్రీనివాస కళ్యాణానికి టిటిడి బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు,దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారని,రెండవ రోజు ఉదయం సత్యనారాయణ స్వామి వ్రతం జరగనున్నదని ఈ వ్రతంలో దంపతులతో కలిసి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు.మూడవరోజు శ్రీశైలం వేద పండితులచే శ్రీ శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనున్నదని ఈ కళ్యాణాన్ని కనులారా తిలకించాలని ఎమ్మెల్యే నెహ్రూ భక్తులకు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ఇర్రిపాక ఏలేరు నదీ తీరం ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం ఇక్కడున్న ఆలయాలను దత్తత తీసుఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ మెంబర్ భూపాలపట్నం ప్రసాద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు, జగ్గంపేట ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబెర్ బొడ్డేటి సుమన్,భారతీయ ధర్మ పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలచర్ల నాగేంద్ర చౌదరి,నెహ్రూ వ్యక్తిగత కార్యదర్శులు ప్రసాద్,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్యానల్స్ నాసిరికం.... ఎమ్మెల్యే తాటిపర్తి.



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** గిరిజనుల ఉన్నతికి మీరు కృషి చేస్తున్నారని కానీ సోలార్ ప్యానల్ విషయంలో సంబంధిత నాయకులు కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడుతున్నారని ఇటువంటి వాటిని అడ్డుకోవాలని శాసనసభ్యులు తాటిపర్తి కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతంలో సైతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే సోలార్లను మంజూరు చేశారని వాటి బహుతవ్యం 25 సంవత్సరాలు ఉంటాయని కానీ అవి నాశనం కావడం వల్లనే ప్రస్తుతం రెండవసారి మంజూరు చేశారని ఇప్పుడు కూడా నాసిరకపు సోలార్ వ్యవస్థను రూపొందించారని విద్యుత్ శాఖ మాత్యులు ఈ విషయమై దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రజలకు మీరు మంచి చేస్తున్నారని కానీ సంబంధిత ఇన్చార్జి మరియు కాంట్రాక్టర్ నా చిరాకు వస్తువులు మంజూరు చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఈ విషయమై దృష్టి సారించాలని ఆయన పత్రికమ్మకంగా కోరారు. గతంలో ఇదేవిధంగా కాసులకు కక్కుర్తి పడి ప్రచార ఆర్భాటాలకు నాసిరకమైన పరికరాలు వినియోగించడం వల్లనే పట్టుమని 12 నెలలలోనే అవి పని చేయడం మానివేసే అన్నారు. వాటి బహుతవ్యం 25 సంవత్సరాలు ఉంటుందని ఇంత త్వరగా నాశనం అయ్యాయంటే నాణ్యత లోపాలను పరిశీలించాలన్నారు. పాలుట్లలో వైసీపీ హయాంలో 42 లక్షలతో సచివాలయ నిర్మాణాలు జై జై ఎమ్ స్కీముల కింద 29 లక్షలతో జలజీవన మిషన్ తో త్రాగునీరు 25 లక్షలతో సిసి రోడ్లు 15 లక్షలతో రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. నాడు నేడు క్రింద 20 లక్షలతో పాఠశాలల ఆధునీకరణ పద్ధతులతో పాటు ప్రస్తుతం జడ్పీ గ్రాంట్ నిధుల క్రింద ఏడు లక్షలతో మీ రోడ్డు నిర్మాణాలకు అనుమతి తీసుకున్నామన్నారు. పాలుట్ల ప్రజల అభివృద్ధి కోసం శాశ్వత కార్యక్రమాలను నిర్వహించిన ఘనత వైఎస్ఆర్సిపి కి మాత్రమే దక్కుతుందన్నారు. పాలుట్ల ప్రజల అభివృద్ధి కోసం శాశ్వతమైన కార్యక్రమాలు నిర్వహించి పాలులను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేసిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కిందన్నారు. అలాగే పాలుట్ల అభివృద్ధి కోసం ఢిల్లీలోని కేంద్ర అటవీ శాఖ మంత్రి ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ డ్యూయల్ వరం ను ప్రత్యక్షంగా కలిసి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరినట్లు ఆయన తెలియజేశారు. గిరిజనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని ఆయనతోపాటు కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ కు సైతం వినతిపత్రాలు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాలుట్ల రోడ్డు నిర్మాణానికి గతంలో సైతం వెంట పత్రాలు అందజేశామని కానీ అధికారులు మాత్రం స్పందించడం లేదని గిరిజన ఆరోగ్య రీత్యా రోడ్డు నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రులను కోరినట్లు ఆయన తెలియజేశారు. అటవీ శాఖ అధికారులు సైతం మంత్రంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఈ ప్రాంత ప్రజల అభివృద్ధిని కోరుకొనడం లేదని ఆయన అన్నారు. గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లోనే ఒక రోల్ మోడల్ గ్రామంగా పాలుట్ల గ్రామం నిలిచిందన్న విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. అలాగే ఈ ప్రాంతంలో ఇష్టకామేశ్వరి ఆలయానికి రోడ్డు నిర్మాణం మరియు ముఖ్యంగా త్రాగునీటి అవసరాలకు బోర్లను ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి మాత్రమే దక్కింది అన్నారు. దేశబద్దలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న 40 ఇయర్స్ ఇండస్ట్రీ ప్రభుత్వం ఏనాడైనా రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కోసం పని చేసే చేసి ఉంటే పత్రిక ముఖంగా తెలియజేయాలని ఆయన కోరారు. ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను మభ్యపెడుతూ ముఖ్యంగా గిరిజనులను మోసం చేయడం తప్పు అని ఆయన అన్నారు. ప్రస్తుతం మీరు చేస్తున్న మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేవని ఆయన తెలిపారు. నిజంగా అభివృద్ధి కోసం వాటిని బాహాటంగానే తెలియజేయాలని ఆయన కోరారు. ఇప్పటికైనా నైతిక విలువలు పాటించి రాజకీయాలను పక్కనపెట్టి పాలుట్ల గిరిజనం కోసం చేస్తున్న కార్యక్రమాలను సక్రమంగా తెలియజేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏ కుల ముసలారెడ్డి సేనా రెడ్డి బుజ్జి కొప్పర్తిచిన ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి..!! సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ(నందికొట్కూరు)పిలుపు..!!

**నందికొట్కూరు ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** బి.జె.పి కేంద్రంలో రెండవ విడత అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంట్లో తనకున్న మందబలంతో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను ఆమోదించింది.ఈ ఆరు సంవత్సరాలుగా దేశంలో అనేక నిరసనలు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా జరుగుతుండడంతో అవి ఆచరణలో అమలులోకి రాలేదు.లేబర్ కోడ్లు రద్దు చేయాలని తదితర అనేక కార్మిక సమస్యలపై ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మున్సిపల్ ఆఫీసు ఆవరణలో గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ. ఎఫ్.టి.యూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.అరుణ్ కుమార్,నంద్యాల జిల్లా అధ్యక్షులు పి.మజీద్మియాలు మాట్లాడుతూ పారిశ్రామిక విప్లవం నుండి ఉద్భవించిన కార్మిక వర్గము ఎనిమిది గంటల పని దినాలని సాధించడానికి అనేక కష్టాలు నష్టాలు చవిచూసి అనేక సమర శీల పోరాటాలు నిర్మించింది అలసటకు గురికాకుండా అనేక సమ్మెలను నిర్వహించింది.తీవ్రమైన నిర్బంధ కాండకు గురైంది జైలు జీవితాలను అనుభవించింది.ఉరికంబాలను ఎక్కింది ఇప్పటివరకు ఉనికిలో ఉన్న కార్మిక చట్టాలను భారత కార్మిక వర్గం అనేక అసమాన త్యాగాలతో కూడిన దీర్ఘకాలిక పోరాటాల ద్వారా సాధించుకున్నది ఆ చట్టాలు ప్రభుత్వాల దయ దక్షిణల మీద





ఆధారపడి ఇచ్చిన బహుమతులుగా రాలేదు ప్రతి చట్టం సాధన వెనుక దీర్ఘకాలిక అలసట లేని నిరంతరాయ పోరాటం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి లేబర్ కోడ్ల రద్దు అయ్యేంత వరకు పోరాటం నిర్వహిస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సి.పి.ఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి వై.నరసింహులు మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూ.పీ.ఏ ప్రభుత్వం పరిపాలన చేస్తున్న కాలంలో ప్రైవేటీకరణ విధానాలను అమలులోకి తెచ్చింది.కాంట్రాక్టు కార్మిక విధానాలను వేగిరపరిచింది ప్రభుత్వ రంగంలోనే భద్రత అప్పులు లేని స్కీం వర్కర్లను ప్రవేశపెట్టింది.కానీ ఆనాడు వ్యతిరేకించిన బి.జె.పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ పరిశ్రమలను జాతీయ సంపదను,జాతీయ వనరులను ఇతర అన్ని రంగాలను స్వదేశీ దేశభక్తి జాతీయత పేరిట కార్పొరేట్ ప్రపంచానికి అప్పజెప్పింది తమ పెట్టుబడులకు ఆస్తులకు సంపాదనను గండి కొడుతున్న లాభాలను దెబ్బతీస్తున్న కార్మిక చట్టాలను సవరించాలని కార్పొరేట్ శక్తులు బి.జె.పి ప్రభుత్వాన్ని కోరాయి.ఈ డిమాండ్ ను కాంగ్రెస్ పరిపాలన కాలంలో కూడా కార్పొరేట్ శక్తులు పెట్టాయి అయితే అవి సంకీర్ణ ప్రభుత్వాలు అయినందున అది సాధ్యం కాలేదు.కార్పొరేట్ వ్యక్తుల అండదండలతో అధికారంలోకి వచ్చిన బి.జె.పి ప్రభుత్వం పార్లమెంటులో తనకున్న సంఖ్యా బలాన్ని ఉపయోగించుకుని కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాన్ని చేకూర్చే నాలుగు లేబర్ కోడ్లు తెచ్చింది కావున ఈ లేబర్ కోడ్లు రద్దయింతవరకు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక రైతు కూలీలు అందరూ ఐక్యంగా పోరాటం నిర్వహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కె. గోవిందు కార్యదర్శి శేఖర్,డైలీ వెజ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్ రవణమ్మ, వెంకటేశ్వర్లు,రాజు లింగన్న, కార్మికులు పాల్గొన్నారు.

# 5వ రోజుకు చేరిన



**ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** ఓచర్ పెయిడ్ మరియు ఎఫ్.టి.సి.ఎల్.ఆర్ ఉద్యోగుల నిరవదిక రిలేనిరాహార దీక్ష.. యానం జనవరి 6 అఖండ భూమి న్యూస్ యానం ప్రజాపనుల శాఖ కార్యాలయంవద్ద గత 5 రోజుల నుండి ఎఫ్.టి.సి.ఎల్.ఆర్ మరియు ఓచరు పెయిడ్ ఉద్యోగులు చేస్తున్న నిరవదిక రిలేదీక్షకు సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు జి. దుర్గాప్రసాద్ యానం సి.ఐ.టి.యు నాయకులు టి. శ్రీనివాసరావు శుక్రవారం సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగాసి.ఐ.టి.యు నాయకులుజి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పాండిచ్చేరి రాష్ట్ర ముఖ్యమంత్రి రంగస్వామి అసెంబ్లీ సాక్షిగా 10 సంవత్సరాలు సర్వీసు ఉన్న వారందరినీ రెగ్యులర్ (క్రమబద్ధమైన) ఉద్యోగులుగా చేస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.గత 14 సంవత్సరాలుగా యానం ప్రజాపనుల శాఖలో పనిచేస్తున్న వోచరు ఉద్యోగులను పర్మినెంట్(శాశ్వతం) ఉద్యోగులుగా చేయాలని డిమాండ్ చేశారు.గత 15 సంవత్సరాలనుండి పనిచేస్తున్న వారికి పి.ఎఫ్ మరియు ఇ.ఎస్.ఐ లేకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికైనా వీరందరికీ పి.ఎఫ్,ఇ.ఎస్.ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# కిర్లంపూడి నుండి కాశీ యాత్రకు సైకిల్ పై పయనమైన కోరంగ శ్రీను

-- శ్రీను కిర్లంపూడి వాకర్స్ క్లబ్ సభ్యుడు కావడంతో యాత్ర జయప్రదం కావాలని సభ్యులు ఆశీస్సులు



**కిర్లంపూడి(ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** కేంద్రమైన కిర్లంపూడి వాకర్స్ క్లబ్ సభ్యుడు కోరంగ శ్రీను కాశీ విశ్వేశ్వర స్వామిని,అన్నపూర్ణాదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకునేందుకు కిర్లంపూడి నుండి కాశీకి సైకిల్ యాత్రపై బయలుదేరాడు.దీంతో కిర్లంపూడి వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పెంటకోట మూర్తి ఆదేశాలతో కిర్లంపూడి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు నైదాన రఘు (బాబ్జి )ఆధ్వర్యంలో పలువురు వాకర్స్ క్లబ్ సభ్యులు కోరంగ శ్రీను ఇంటికి వెళ్లి కాశీకి సైకిల్ పై యాత్ర సాహసోపేతమైన నిర్ణయమని ధైర్యంగా వెళ్లి కాశీ విశ్వేశ్వర స్వామిని,అన్నపూర్ణ దేవి అమ్మవారిని దిగ్విజయంగా దర్శించుకుని,వారి ఆశీస్సులు మెండుగా పొందాలని శ్రీనుకు ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు గొడే శేఖర్,పెనగంటి గోవిందు,దాడి కాశీ,డాక్టర్ రాంబాబు,డాక్టర్ మహేష్,పువ్వల స్వామి,కొలిమల్ల నూకరాజు,రాపేటి సుబ్బారావు,వేమన సత్యన్నారాయణ,జొన్నకూటి నాగేశ్వరావు,కోరంగ శ్రీను కుటుంబ సభ్యులు,పలువురు వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పట్టాలు అందించి న్యాయం చేయాలి



**గోకవరం ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** ఎన్నో ఏళ్లుగా గిరిజనులు, దళితులు సాగులో వున్నా భూములకు పట్టాలు అందించాలని సిపిఐ(ఎంఎల్ ) లేబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు డిమాండ్ చేశారు. పార్టీ శ్రేణులతో కలిసి గోకవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నుంచి తాహసిల్దార్ కార్యాలయం వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన దిగారు. ఈ సందర్భంగా ఏగుపాటి అర్జునరావు మాట్లాడుతూ గోకవరం మండలం మల్లవరం గ్రామం కలిజోళ్ళ పేటలో ఏలేరు నివాసితులు, జగ్గంపేట మండలం గోవిందపురానికి చెందిన గిరిజనులు, దళితులు భూపతి పాలెం గ్రామంలోని భూములను 30 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారన్నారు. దీనిపై ఎన్నోసార్లు వినతులు అందించిన న్యాయం జరగలేదన్నారు. నేటికీ కనీసం పట్టాలు రాక రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి పట్టాలు అందించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగ్గంపూడి రాజా, రేపల్లె వీరలక్ష్మి, దిమ్మిది అప్పారావు, నల్లమాటి సన్యాసిరావు, కొట్టం సన్యాసిరావు,వీరబత్తుల లోవరాజు, కోరుకొండ మరిడమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏవో సుధామాధురి ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

--బూరుగుపూడిలో రైతులకు అవగాహన కార్యక్రమం

--సామూహిక ఎలుకల నిర్మూలనతోనే అధిక దిగుబడులు



**ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** సామూహిక ఎలుకల నిర్మూలనతోనే రైతులు అధిక దిగులు సాధించవచ్చునని మండల వ్యవసాయ శాఖాధికారిణి నాగం సుధామాధురి అన్నారు.శుక్రవారం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో సామూహిక ఎలుకల నిర్మూల కార్యక్రమంపై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బూరుగుపూడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో నాగం సుధామాధురి పాల్గొని మాట్లాడుతూ ఎలుకల జీవిత చరిత్ర అవి అవి చేసే నష్టాలు గురించి రైతులకు వివరించారు.రైతులందరూ విధిగా సామూహికంగానే ఎలుకల నిర్మూలనకు చర్యలు చేపట్టాలన్నారు.ఎలుకల నిర్మూలనకు బ్రొమోడయోలిన్ మందును ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని రైతులకు తెలియజేశారు.హెక్టారుకు పది గ్రాముల మందు సరిపోతుందని,10 గ్రాముల మందును 10 గ్రాముల నూనె 480 గ్రాములు నూకలు కలిపి మందు తయారు చేసే విధానాన్ని రైతులకు ప్రయోగాత్మకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆశపు బద్రి, ఉప సర్పంచ్ పాటంశెట్టి కృష్ణమూర్తి,గ్రామ వ్యవసాయ సహాయకులు హరిత పలువురు రైతులు పాల్గొన్నారు.

# శరభవరంలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

--హాజరై రైతులకు అవగాహన కల్పించిన ఏడిఏ శ్రీనివాసరావు,ఏరువాక సైంటిస్ట్ వెంకటనరసింహం

--సామూహిక ఎలుకల నిర్మూలనతోనే అధిక దిగుబడులు









**ప్రత్తిపాడు, ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామంలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో సామూహిక ఎలుకల నిర్మూల కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా శరభవరంలో జరిగిన కార్యక్రమానికి ఏరువాక సైంటిస్ట్ వెంకట నరసింహం,జగ్గంపేట వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు హాజరై రైతులకు సామూహిక ఎలుకల నిర్మూలనపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలుకల జీవిత చరిత్ర అవి అవి చేసే నష్టాలు గురించి రైతులకు వివరించారు.రైతులందరూ విధిగా సామూహికంగానే ఎలుకల నిర్మూలనకు చర్యలు చేపట్టాలన్నారు.ఎలుకల నిర్మూలనకు బ్రొమోడయోలిన్ మందును ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని రైతులకు తెలియజేశారు.హెక్టారుకు పది గ్రాముల మందు సరిపోతుందని,10 గ్రాముల మందును 10 గ్రాముల నూనె 480 గ్రాములు నూకలు కలిపి మందు తయారు చేసే విధానాన్ని రైతులకు ప్రయోగాత్మకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ దివ్య,ఏఈఓ వీరార్జునరావు,వ్యవసాయ సహాయకులు సాయి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇర్రిపాకలో స్వామివారి దివ్య కళ్యాణానికి ముమ్మర ఏర్పాట్లు

కళ్యాణ ఏర్పాట్లలో నిమగ్నమైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

బిబిస్వామి వార్ల కళ్యాణం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఈనెల 7 ,8 ,9 తేదీలలో జరప తల పెట్టిన దైవ కార్యక్రమాల్లో భాగంగా నేటి నుండి అనగా శనివారం సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి కళ్యాణం, ఆదివారం ఉదయం సామూహిక సత్యదేవుని వ్రతాలు, సాయంత్రం 6:00 నుండి శ్రీ సత్యదేవుని కళ్యాణం, సోమవారం సాయంత్రం 6:00 నుండి శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి మహోత్సవములకు భక్తులు భారీగా హాజరై కనులారా తిలకించాలని జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు లీడర్ లీడర్ జ్యోతుల నెహ్రూ యావన్మంది భక్తులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తన స్వగ్రామైన ఇర్రిపాకలో ఏలేరు నది తీరాన సుమారు 8 ఎకరాల ప్రాంగణంలో స్వామి వార్ల దివ్య కళ్యాణానికి సుప్రసిద్ధ వేదపండలు పండితులు వస్తున్నారని, ఈ కళ్యాణ కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. మొదటి రోజు శ్రీ శ్రీనివాస కళ్యాణానికి టిటిడి బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు, దేవాదాయ శాఖమంత్రిఆనంరామనారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని రెండవ రోజు ఉదయం సత్యనారాయణ స్వామి వ్రతం జరగనున్నదని ఈ వ్రతంలో దంపతులతో కలిసి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. మూడవరోజు శ్రీశైలం వేద పండితులచే శ్రీ శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనున్నదని ఈ కళ్యాణాన్ని కనులారా తిలకించాలని ఎమ్మెల్యే నెహ్రూ భక్తులకు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ఇర్రిపాక ఏలేరు నదీ తీరం ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం ఇక్కడున్న ఆలయాలను దత్తత తీసుకోవడం జరిగిందని ,ఇది మంచి శుభ పరిణామమని అన్నారు.

# శ్రీశైలదేవస్థానం శ్రీ స్వామి అమ్మవార్ల హుండీల లెక్కింపు



**శ్రీశైలం ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానానికి హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,76,22,452/నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 25 రోజులలో 12.01.2026 నుండి 05.02.2026 వరకు సమర్పించడం జరిగింది. ఇందులో ఉభయ దేవాలయాల హుండీల ద్వారా 3,73,32,470/-లు మరియు అన్న ప్రసాదవితరణ హుండీల ద్వారా రూ. 2,89,982లు లభించాయి. కాగా అప్రైజర్ హాజరు కాని కారణంగా బంగారు, వెండి లెక్కించబడలేదు. అదేవిధంగా 526, యుఎస్ఏ డాలర్లు, 84,సింగపూర్ డాలర్లు, 140,కెనడా డాలర్లు, 10 - ఆస్ట్రేలియా డాలర్లు, 10,ఈరోస్, 55 - ఇంగ్లాండు ఫౌండ్స్, 28 మలేషియా రింగిట్స్, 10 -సౌదీరియాల్స్, 800 ఓమన్ బైసా,1435,యు.ఎ.ఇ దిర్హామ్స్ ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# సీడ్ సప్లయర్స్ తో సమావేశామైన ఏపీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



**డోన్ ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** విజయవాడలో "ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్" హెడ్ ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సీడ్ సప్లయర్స్ తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ూూాూణజూ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి గారు రానున్న సీజన్ లో రైతులకు సీడ్ సప్లయ్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకొని సహకరించాలని సప్లయర్స్ కి తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి సీడ్ సప్లయర్స్ రావాల్సిన బకాయిల పై ఈ సమావేశంలో ప్రధానంగా వారితో చర్చించడం జరిగింది.

# రైతులందరు "రైతు యాప్" డౌన్ లోడ్ చేసుకోనీ ఈ సేవలను పొందండి.. ఏవో. రాజేశ్వరి



**గోకవరం అఖండ భూమి ఫిబ్రవరి 6:** మండలంలో ఉన్న రైతులందరూ, రైతులు వారికి. ఉన్న సర్వే నంబర్ లు వెబ్లాండ్ లో ఆధార్ తో లింక్ అయ్యి ఆధార్ తో లింక్ అయ్యిన ఫోన్ నెంబర్ కలిగి ఉంటే గూగుల్ ప్లే స్టోర్ నుండి రైతు యాప్ డౌన్ లోడ్ చేసుకుని ఈ క్రింది తెలిపిన సేవలు పొందవచ్చును. ఏవో. సూచించారు.మీ గ్రామంలో మీ పంటల సర్వే నంబర్ వారిగా ఈ పంట నమోదు అయ్యిన వివరాలు ( ఒకవేళ తప్పుగా నమోదు అయ్యి ఉంటే రైతు స్వయంగా చేసుకోవచ్చు గ్రీవెన్స్ పెట్టుకోవచ్చు) .విధంగా డ్రోన్స్ ద్వారా పిచికారి కొరకు అర్జీ పెట్టుకోవచ్చు మండలం లో ఉన్న డ్రోన్ వివరాలు చూపిస్తాయి. మీ గ్రామంలో ఇంకా 11 అంకెల విశిష్ట సంఖ్య రాని రైతుల వివరాలు రైతు సేవా కేంద్ర సిబ్బంది మీ గ్రామ రైతుల గ్రూప్ లో పెడుతున్నారు. వారు వెంటనే రైతు సేవా కేంద్ర సిబ్బంది నీ సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకో కపోతే,వారికి పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీ భవ డబ్బులు, ఫిబ్రవరి నెలలో జమ కావుఅని.రైతులంతా ఈ విషయాలు గమనించలనీ మండల వ్యవసాయ శాఖ అధికారిని పి. రాజేశ్వరి తెలియజేశారు.ఈ సారి ఈ పంటలో ఈ క్రింది కొత్త విషయాలు ఉన్నాయి. ప్రతి రైతు కి ఎవరి ఆధార్ కి ఫోన్ నెంబర్ లింక్ అయ్యింది వారికి "3" ఎస్ ఎం ఎస్ లు తెలుగులో వస్తాయి.ఆ మెసేజ్ లు వస్తేనే మీ ఈ పంట నమోదు పూర్తి అయినట్లు లెక్క.తెలియ వస్తుంది.ఒక వేళ ఏమైనా తేడాలు ఉంటే ఈ క్రింది తెలిపిన విధంగా రైతు యాప్ లో కూడా చెక్ చేసుకోవచ్చు అని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై ఐదు రోజుల వర్క్‌షాప్ ముగింపు



**కో య్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** పీఎం--ఉషా పథకం లో భాగంగా, మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం సైబర్ సెక్యూరిటీపై ఐదు రోజుల వర్క్‌షాప్ సోమవారం (02--02--2026) ప్రారంభమై, శుక్రవారం (06--02--2026) న విజయవంతంగా ముగిసింది. ఈ వర్క్‌షాప్‌ను పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. వి. చిట్టబ్బాయి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన ప్రతి విద్యార్థినికి అత్యంత అవసరమని అన్నారు. ఈ వర్క్‌షాప్‌ను విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని నూతన సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారని తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఉపాధి అవకాశాలను పొందేందుకు ఈ తరహా శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌కు కోఆర్డినేటర్‌గా కామర్స్ లెక్చరర్ బోండ్ల శేఖర్ వ్యవహరించగా, కంప్యూటర్ ట్రైనర్ సుర్ర శరత్ బాబు సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన వివిధ అంశాలపై శిక్షణ అందించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డేటా భద్రత, సోషల్ మీడియా భద్రత, సైబర్ ప్రమాదాలు మరియు వాటి నివారణ చర్యలపై విద్యార్థినులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థినుల్లో సాంకేతిక నైపుణ్యాలు, డిజిటల్ భద్రతపై అవగాహన మరింత పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. 06--02--2026 న నేటితో ఈ సైబర్ సెక్యూరిటీపై ఐదు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది.

# డి.ఈ.వో.పర్యవేక్షణ భాగంగా అక్రమ ఉపాధ్యాయుల డిపిటేషన్ ల పై ఏం. ఈ.వో.బాలాజీ పై చర్యలు ఏది

డుమ్మా కొట్టిన ఉపాధ్యాయుల పై సోకాజ్ నోటీస్ ఇచ్చిన ఏం.ఈ.వో.బాలాజీ

ఇష్ట రాజ్యాంగ ఉపాధ్యాయుల డిపిటేషన్ ఏం ఈ వో పై శాఖ పరమైన చర్యలు లేదా...



**అల్లూరి జిల్లా అనంతగిరి ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం లో గత వివిధ పత్రికలలో డుమ్మా కొట్టిన ఉపాధ్యాయులు,అక్రమ ఉపాధ్యాయుల డిపిటేషన్ లపై వరుసగా వివిధ పత్రికల ద్వారా కథనాలు తెలుసుకుని ఉన్నాం, అయితే మండలంలోని గత మంగళవారం నాడు అల్లూరి సీతారామరాజు జిల్లా ఉన్నత జిల్లా విద్యాశాఖ అధికారి పర్యటన భాగంగా అక్రమ డిప్యూటేషన్ లపై డూమ్మకొట్టిన ఉపాధ్యాయులపై గిరిజన సంఘాల నాయకులతో పాటు విద్యార్థి సంఘాల నాయకులతో మండల కేంద్రమైన విద్యాశాఖ కార్యాలయంలో దిశా నిర్దేశం జరిగింది, జిల్లా ఉన్నతాధికారి డిఈవో రామకృష్ణ ఆధ్వర్యంలో అనంతగిరి జడ్పిటిసి డి గంగరాజు లతో పాటు విద్యార్థి సంఘాల నాయకులతో విద్యా వ్యవస్థ పై సమావేశం నిర్వహించడం జరిపారు, కానీ అక్రమ ఉపాధ్యాయుల డిప్యూటేషన్ లు చేసిన మండల విద్య శాఖ అధికారి కె. బాలాజీ పై ప్రభుత్వ శాఖ పరమైన చర్యలు ఏది. డుమ్మా కొట్టిన ఉపాధ్యాయులపై సోకజ్ నోటీస్ ఇవ్వవచ్చు కానీ ఇతనిపై మాత్రం జిల్లా ఉన్నత అధికారి ఏం చర్యలు తీసుకున్నట్టు అని మండలంలో ఉన్న వివిధ సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు, అయితే మండలంలో ఎంఈవో బాలాజీ గత మూడు సంవత్సరం కిందట బదిలీపై వచ్చిన తర్వాత మండలంలో విద్యాశాఖ చార్జి తీసుకున్నప్పటి నుండి నేటి వరకు 175 పాఠశాలలలో కనీసం 50 పాఠశాలలకు కూడా పర్యవేక్షణ లేకపోవడం విడ్డూరమని విద్యార్థుల సంఘాలు నాయకులు మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు, అలాగే డుమ్మా కొట్టిన ఉపాధ్యాయులపై ఈయన సోకజ్ నోటీస్ ఇవ్వవచ్చు కానీ ఇష్ట రాజ్యాంగ ముడుపులు తీసుకుని ఉపాధ్యాయుల డిప్యూటీషన్ చేసినటువంటి మండల విద్యాశాఖ అధికారి పై జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారి ఏం చర్యలు తీసుకున్నరని మండలంలో తదితర పంచాయతీల గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు వివిధ సంఘాల నాయకులు వేచి చూస్తున్నారు,కాబట్టి ఇప్పటికైనా జిల్లా ఉన్నత విద్య శాఖ అధికారి ప్రభుత్వ శాఖ పరమైన చర్యలు తీసుకొని మండల విద్య శాఖ అధికారికి బదిలీ చేయాలనీ కోరుతున్నారు,డి ఈ. వో.ని వివరణ కోరగా డుమ్మా కొట్టిన ఉపాధ్యాయులపై సోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగింది,అలాగే అక్రమ ఉపాధ్యాయుల డిపిటేషన్ లు చేసిన మండల విద్య శాఖ అధికారికి ప్రభుత్వ శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వివరించడం జరిగింది,

# రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక ఆదాయం ఐ ఏ ఎస్. డాక్టర్ వి.వినోద్ కుమార్





**( రేపల్లె కాన్స్టెన్సీ ఇన్చార్జ్: సిహెచ్ రాంబాబు. ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** రేపల్లె నియోజకవర్గం లోని నగరం మండలంలో పెద్దవరం గ్రామంలో రి సర్వే పూర్తి అయిన అనంతరం రాజముద్ర తో ముద్రించిన భూహక్కు పత్రాలు,పట్టాదారు పాసు బుక్స్ (మీ భూమి- మీ హక్కు) పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే "పరిష్కారం మండల స్థాయిలోనే పరిష్కారం జరుగుతుంది భూమి ఉన్న ప్రతి రైతు భూమిలో పంటలు వేయాలి ప్రజలు అధికారులకు సహకరించాలి కుటుంబ భూ సమస్యలు వారే పరిష్కరించుకోవాలి భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే మీ" భూమి -మీ హక్కు " మీ భూమి - మీ హక్కు" కార్యక్రమం ద్వారా రైతులకు స్పష్టమైన భూహాకులు లభిస్తాయని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత సంవత్సరము నుంచి చెబుతున్నారు రైతుల భూ సమస్యలను పరిష్కారం చేయాలని రెవెన్యూ సమస్యలకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రీ సర్వే పూర్తయ్యాక శాస్త్రీయంగా రూపొందించిన భూహక్కు పత్రాలు పట్టాదారు పాసు బుక్స్ రాజముద్ర తో జారీ చేయడం వల్ల భూమి యజమాన్యంపై ఎలాంటి సందేహాలుకు తావు ఉండదు అన్నారు. రీసర్వే ప్రక్రియలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూముల సరిహద్దులు,విస్తీర్ణం కచ్చితంగా నిర్ధారించామన్నారు. దీని ద్వారా భూమి వివాదాలు తగ్గడమే కాకుండా,రైతులకు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా అందే అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామంలో 35 మంది రైతులకు పాస్ బుక్స్ ఉన్నాయని ఈరోజు 276 మంది రైతులకు పాస్ బుక్స్ అందజేయడం జరిగిందని, మిగిలిన 49 మంది రైతులకు పుస్తకాలలో కొన్ని తప్పులు వచ్చాయని వాటిని కూడా మళ్లీ ప్రభుత్వానికి పంపించి సరిచేసిన తర్వాత వచ్చే నెల రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.( భూ హక్కు పత్రాలు) పాస్ బుక్స్ లో జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని రైతులకు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్.సూచించారు రెవెన్యూ సమస్యలు రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మీ భూమిపై మీరు ఏదో ఒక రకమైన పంట వేసుకొని ఉండాలన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా పంటలు వేసుకుంటే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సంవత్సరం పొడుగున ఆదాయం వస్తుందన్నారు జిల్లా నుండి ఇతర పట్టణాలకు వలసలు వెళ్తుంటారని అలా వెళ్లకుండా జిల్లాలోని అన్ని గ్రామాల్లో డ్వాక్రా సంఘంలో ఉన్న ప్రతి మహిళలకు ఏదో ఒకటి చేతివృత్తుల ద్వారా వివిధ రకాల వస్తువుల తయారీ చేయించే విధంగా వారిని అదనపు ఆదాయం వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని. జిల్లాలో జేసీ ఆర్డీవోలు తాసిల్దారులు రి సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రెవిన్యూ అధికారులు సర్వే సిబ్బంది గ్రామస్తులను అభినందనలు తెలిపారు. ప్రతి శనివారం జిల్లా కలెక్టరేట్లో సీనియర్ సిటిజన్ కు నిర్వహించే కోర్టు కేసుల్లో కూడా ఎక్కువ భూ సమస్యలు వస్తుంటాయని తెలిపారు కొన్ని కుటుంబాల్లోనే భూ సమస్యలకు సంబంధించి రైతులు రెవెన్యూ అధికారుల వద్దకు రావడం జరుగుతుందని తెలిపారు. భూమి ఉన్న రైతులందరికీ ఒక విన్నపం 65 సంవత్సరం నిన్న ప్రతి రైతు తమకున్న భూమిని పిల్లలు అందరికీ సమానంగా రాసి ఇవ్వండి ఇంకా ఎప్పటికీ ఆ కుటుంబంలో భూ సమస్యలు రావని రైతులకుసూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరే రామ్ ఆర్డీవో ఎన్ రామలక్ష్మి, తాసిల్దార్ నాంచారయ్య,జడ్పిటిసి నాగలక్ష్మి, ప్రజా ప్రతినిధులు అనగానే శివప్రసాద్ రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీలో భారీ చేరికలు

అల్లూరి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు శాంతకుమారి







**కొయ్యూరు అల్లూరు జిల్లా ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని విశ్వ విజేతగా తీర్చి దిద్దుతుండటంతో ఆకర్షితులైన ప్రజానికం భారీగా పార్టీలో చేరుతున్నట్లు బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి పేర్కొన్నారు. కొయ్యూరు మండలం కినపర్తి పంచాయతీ గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్ అధ్యక్షతన బిజెపి మండల సమావేశం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ వార్డు సభ్యుడు సుర్ల మణికంఠ, కోన మహేష్, సుర్ల మల్లేశ్వరరావు, నూకరాజు, దుర్గాప్రసాద్ తో పాటు పంచాయతీకి చెందిన సుమారు 70 మందికి పైబడి వైసిపి కార్యకర్తలు బిజెపి లో చేరారు. వారందరికీ అధ్యక్షురాలు శాంతకుమారి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. అందుకు నిదర్శనమే ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజన మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేయటమని, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మల సీతారామన్ నియమించడం మంత్రివర్గంతో పాటు అనేక పదవుల్లో పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలను కల్పించడం ప్రధాని మోదీకే సాధ్యమన్నారు. ప్రజలచే పార్లమెంటు సభ్యులుగా ఎన్నుకోబడిన అభ్యర్థులకు మాత్రమే పార్లమెంట్లో కూర్చునే అవకాశం ఉంటుందని అలాంటిది దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో సర్పంచులుగా ఎన్నికైన సుమారు 500 మంది గిరిజన సర్పంచులతో రాష్ట్రపతి ప్రత్యేక సమావేశాన్ని పార్లమెంట్ వేదికగా నిర్వహించడం అభినందనీయమని ఇటువంటి మహత్తర కార్యక్రమాలు బిజెపికి మాత్రమే సాధ్యమన్నారు. గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, అరకు నియోజకవర్గ ఇన్చార్జి పాంగి రాజారావు మాట్లాడుతూ క్రమశిక్షణ నిబద్ధత కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని కొనియాడారు. ఎన్నికల సమయంలో చుట్టం చూపుగా ఎన్నో పార్టీల వారు ఎందరో నేతలు గ్రామాలకు వచ్చి హామీలు గుప్పిస్తారని ఎన్నికల అనంతరం తిరిగి 5 ఏళ్లదాకా అటువంటి వారు ఎక్కడా కానరారన్నారు. అలాంటి నాయకులు కావాలా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న నాయకత్వం కావాలా ప్రజలే గ్రహించాలన్నారు. బిజెపి సిద్ధాంతాలు నచ్చి ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కినపర్తి పంచాయతీ పరిధి పలు గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు బిజెపిలో చేరటం ఆనందంగా ఉందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, గిరిజన మోర్చా అల్లూరి జిల్లా అధ్యక్షుడు అబ్బాయి దొర, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మత్స్య కొండబాబు పేర్కొన్నారు. ఇతర పార్టీలకంటే భిన్నంగా బిజెపిలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానాన్ని తగిన గుర్తింపును పార్టీ అధిష్టానం ఇస్తుందని, అందుకు నిదర్శనం తానేనని పాడేరు ఎఎంసి చైర్పర్సన్ మచ్చల మంగతల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నేత కేజియా రాణి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి అచ్యుత్, కొయ్యూరు మండల ప్రధాన కార్యదర్శులు పద్మరాజు సన్యాసిరావు, మాజీ మండలాధ్యక్షుడు ఎం అప్పలరాజు, ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్, గూడెం మండల మాజీ అధ్యక్షుడు చిరంజీవి, ఆర్టిఐ జిల్లా నేత అర్జున్ రెడ్డి, ఎస్ ఎస్ ఎఫ్ మండల ప్రచారక్ శ్రీను, అన్నపూర్ణ, ఉష తదితర పలువురు నేతలతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పంచాయతీ వాసులు మండల పదాధికారులు పాల్గొన్నారు.

# ఫొటో - వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఆ రెండు గ్రామాల ప్రజలకు డౌనూరు డిపో ద్వారా సరుకులు పంపిణీ.

తహసీల్దార్ కు ఆయా గ్రామస్తులు కృతజ్ఞతలు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం చిట్టింపాడు జిసిసి నిత్యవరస సరుకుల డిపో నుంచి విడతీసి డిపో కు దాదాపు (రానుపోను) 32కిలోమీటర్ల దూరం లో ఉన్న గోపవరం, లింగాపురం గ్రామాలకు ప్రత్యేక సబ్ డిపో ఏర్పాటు చేయాలని ఆయా గ్రామస్తులు తహసీల్దార్ మురళీబాబు కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు శు క్రవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మురళీ బాబు ను కలిగి ఆయా గ్రామస్తులు నిత్యావసర సరుకులు తెచ్చుకునేందుకు వారు అన్నీ కిలోమీటర్ల దూరం వెళ్ళి రావల్సిన పరిస్థితి పై స్వయంగా వివరించారు. గత పదేళ్ళగా ప్రధాన డిపో నుండీ వేరు చేసి తమకు దగ్గరగా ఉండే గోపవరం లో సబ్ డిపో ఏర్పాటు చేయాలంటూ అధికార్లు కు విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోలేదని తెలిపారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ జిసిసి డి ఏం తో ఫోన్ ద్వారా సంప్రదించగా ప్రస్తుత పరిస్థితిలో సబ్ డిపో ఏర్పాటు చేయలేమని ఆయా గ్రామాలకు మరింత అందుబాటులో ఉన్న డౌనూరు జీసిసి డిపో కు ఆ రెండు గ్రామాల రేషన్ కార్డులను బదిలీచేసి ఆ డిపో ద్వారా అందించే వేసులుబాటు కల్పిస్తామని తహసీల్దార్ మురళీ బాబు ఆదేశాలపై తెలియజేసినట్టు గోపవరం, లింగాపురం గ్రామస్తులు తెలిపారు. తమ ఇబ్బందులపై తక్షణమే స్పందించి రేషన్ సరుకులు పొందే అవకాశం కాల్పించుటకు చర్యలు తీసుకున్న కొత్తగా వచ్చిన తహసీల్దార్ మురళీబాబు కు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు.

# ముఖ్యమంత్రి ని కలిసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరావు యాదవ్...



**డోన్ ప్రతినిధి గణేష్,ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** మీ భూమి - మీ హక్కు కార్యక్రమం లో భాగంగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు కు విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని మర్యాద పూర్వకంగా కలిసిన డిసిఎంఎస్ చైర్మన్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. నాగేశ్వరావు యాదవ్. బిసి ల సమస్యలను జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ యొక్క సమస్యలను విన్నవించారు....

# వన్ టైం సెటిల్మెంట్ ను డ్వాక్రా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి

--కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, తోట గాంధీ

-- వీరవరంలో ఏపీఎం వేదకుమారి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం



**కిర్లంపూడి,(అఖండభూమి న్యూస్ ఫిబ్రవరి 6):** కిర్లంపూడి మండలం వీరవరం కెనరా బ్యాంక్ పరిధిలో రుణాలు తీసుకుని దీర్ఘ కాలంగా చెల్లించని డ్వాక్రా సంఘాల సభ్యులు బ్యాంకు వారు ఇచ్చిన అవకాశంతో వన్ టైం సెటిల్మెంట్ ద్వారా చెల్లించి రుణ విముక్తి నుండి ఉపశమనం పొందడమే కాకుండా,బ్యాంకు వారికి సహకరించాలని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ మహిళా సంఘాల సభ్యులను కోరారు.వీరవరం కెనరా బ్యాంక్ పరిధిలో రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించని డ్వాక్రా సంఘాల మహిళలతో ఏపీఎం శరకణం వేదకుమారి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆర్ గణేష్,స్థానిక మేనేజర్ జి వి ఎస్ మణికంఠ,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోట రవి,తోట గాంధీ మాట్లాడుతూ దీర్ఘకాలంగా తీసుకున్న రుణాలు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా చెల్లించి బ్యాంకుకు సహకరించడమే కాకుండా,మరిన్ని రుణాలు డ్వాక్రా సంఘాల మహిళలకు ఇచ్చేందుకు బ్యాకులకు సహకరించాలని కోరారు.

# ప్రశ్నించే గొంతుకకు మున్సిపాలిటీ పాలకవర్గంలో అవకాశం కల్పించండి

### సిపిఎం పార్టీ అభ్యర్థి ప్రచారంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్....





**ఆలేరు ఫిబ్రవరి 6. (అఖండభూమి న్యూస్):** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థికి మున్సిపల్ పాలకవర్గంలో అవకాశం కల్పించి, వార్డు అభివృద్ధి కోసం ప్రజల సహకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రజలను కోరారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో సిపిఎం పార్టీ అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మి అజయ్ కి మద్దతుగా ఇంటింటికి వెళ్లి, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక భాగ్యలక్ష్మిని రానున్న మున్సిపల్ ఎన్నికలలో నాలుగో వార్డు అభ్యర్థిగా మున్సిపల్ పాలకవర్గంలో అవకాశం కల్పించాలని కోరారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ ఆలేరు పట్టణంలోని నాలుగో అవార్డులో సిపిఎం పార్టీ అభ్యర్థిగా మొరిగాడి భాగ్యలక్ష్మి అజయ్ ని బరిలోకి దింపిందని చెప్పారు. సిపిఎం పార్టీ ఆలేరు పట్టణ, మండలంతో పాటు అనేక ప్రాంతాలలో ఇల్లు లేని పేదల కోసం నివాస స్థలాల పోరాటం, భూ పోరాటాలు, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి, పాలక ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులను పరిశీలించి, నిరంతరం ప్రజల కోసం పనిచేసే, ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారిని గెలిపించుకొని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మున్సిపాలిటీలో ఎర్రజెండాకు ప్రాతినిధ్యం ఇవ్వాలని అన్నారు. అనేకమంది ఓటర్లు ప్రచారంలో భాగంగా ఆయన దృష్టికి అనేక సమస్యలను తీసుకువచ్చారని తెలిపారు. ప్రజా సమస్యలను తెలుసుకున్న ఆయన మున్సిపాలిటీలలో మున్సిపాలిటీలలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం లేకపోవడం వలన మున్సిపల్ పాలకవర్గం అవలంబిస్తున్న అనేక ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో నాలుగవ స్థానంలో పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ, మిగతా 11చోట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ అభ్యర్థి సుత్తి కొడవలి చుక్క గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అభ్యర్థి మోరిగాడి భాగ్యలక్ష్మి అజయ్, సిపిఎం జిల్లా నాయకులు ఎంఎ ఇక్బాల్, మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్, పట్టణ నాయకులు మోరిగారి రమేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌల్, సుధగాని సత్య రాజయ్య, సంగి రాజు, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, వడ్డెమాను బాలరాజు, ఘనగాని మల్లేశం, తాళ్లపల్లి గణేష్, బొప్పిడి యాదగిరి, చేన్న రాజేష్, కాసుల నరేష్, మొరిగాడి పుష్ప, స్వరూప, ఐలి చంద్రకళ, గనగాని భాగ్యమ్మ, ఐలి అంజమ్మ, మొరిగాడి మంజుల, అనిత, హర్షిత, యాసారపు ప్రసాద్, ఎండి మతిన్, అఖిల్, ప్రజానాట్యమండలి కళాకారులు బిక్షపతి, శ్రీమాన్ బాబు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు....

# రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడే నాయకులు యాదగిరి

### యాదగిరి గెలుపు ద్వారా వార్డు సమగ్ర అభివృద్ధి సాధ్యం....





**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 6. (అఖండభూమి న్యూస్):** రైతాంగం పండించిన పంటల గిట్టుబాటు ధర, మూసి మురికి నీటికి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాల కోసం నిరంతరం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటర్లు ఓట్లు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ ఓటర్లను కోరారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు సిపిఐ ఎం అభ్యర్థి యాదగిరి గెలుపును కాంక్షిస్తూ, వార్డు పరిధిలోని హస్తినాపూర్ కాలనీ, వినోబా నగర్, ఇందిరా నగర్ కాలనీలలో ప్రచారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ ఓట్ల కోసం తప్ప గెలిచిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యలను పరిష్కరించే పరిస్థితులలో పాలకులు లేరని ఆరోపించారు. నాలుగో వార్డ్ లో కృష్ణా జలాల త్రాగునీరు కోసం ఇంటింటికి పైప్లైన్ వేసి, కిటికీ నీళ్లు మాత్రం ఇవ్వడం లేదని చెప్పారు. ఒక్కొక్క కుటుంబం తాగునీరు కోసం వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్న పరిస్థితి నేడు ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. 78 సంవత్సరాల భారతావనిలో నేటికీ పేదలు త్రాగునీరు నోచుకోలేదని అన్నారు. నాలుగో వార్డ్ లో అనేక సమస్యల పరిష్కారం కోసం, గత ఐదు సంవత్సరాలుగా మున్సిపల్ కౌన్సిల్ గా పనిచేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వైపల్యం చెందాలని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హామీలు తప్ప, అమలుకు పూనుకోవడం లేదని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పట్టణాలలో ఉపాధి హామీ, గ్యాస్ సబ్సిడీ, పెన్షన్ల పెంపుదల, ఇంటి స్థలాల ఇలాంటి హామీలు నేటికీ హామీలుగానే మిగిలిపోయాయని చలోక్తులు విసిరారు. నాలుగో వార్డ్ తో పాటు భూధాన్ పోచంపల్లి పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధి కోసం ప్రజల పక్షాన నిలబడి, పాలక ప్రభుత్వాలను నిలదీసే నాయకుడు అవసరం అని అన్నారు. నాలుగో వార్డ్ నుండి పోస్ట్ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి యాదగిరిని ప్రజలందరూ ఆదరించి, అభిమానించి, ఓట్లు వేసి, భారీ మెజార్టీతో గెలిపించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవకాశం ఇవ్వాలని కోరారు. ఓట్ల కోసం ప్రజలను నోట్లతో, మద్యంతో మోసం చేసే వారిని నమ్మకూడదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. యాదగిరి గెలుపు కోసం శనివారం మధ్యాహ్నం నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి, జిల్లా నాయకులు కోటా రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, బొమ్మలరామారం మండల సిపిఎం కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, తుర్కపల్లి మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ నాయకులు బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, బొడిగ రాజన్ బాబు, పోతగల రామచంద్రం, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# కాంగ్రెస్, సిపిఐ పార్టీల అభ్యర్థుల విజయం కోసం గడపగడపకు వెళ్లి, ఓట్లు అభ్యర్థించిన ప్రభుత్వ విప్, మాజీమంత్రి, ఎమ్మెల్సీలు







**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 6. (అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్, సిపిఐ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యములతో కలిసి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో పర్యటిస్తూ, ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని 3వ వార్డు, 2వ వార్డు, 12వ వార్డుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడపగడపకు తిరుగుతూ ప్రజలను కలిసి, కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. 12వ వార్డులో సీపీఐ అభ్యర్థిని కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తిస్తూ, ప్రజల ఇబ్బందులను తొలగిస్తూ, ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలతో పేదలు, బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని వివరించారు. యాదగిరిగుట్ట పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పాటు మిత్రపక్షమైన సీపీఐ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలంత ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములై సరైన నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, తదితరులు, పాల్గొన్నారు....

# విద్యతోపాటు కలలకు రెక్కలు... వెన్నచెడ్ పాఠశాలలో సృజనాత్మకతకు వేదిక










**గండీడ్, ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా తమ సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించేలా గండీడ్ మండలం వెన్నచెడ్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్" కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థులు తమ నైపుణ్యంతో రూపొందించిన చిత్రపటాలు, వ్యర్థ పదార్థాలతో తయారుచేసిన కళాఖండాలు సందర్శకులను మెప్పించాయి. ఈ కార్యక్రమాన్ని పాఠశాల హెడ్మాస్టర్ రవిబాబు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు తమ కలలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పుస్తక విద్యతో పాటు సృజనాత్మక ఆలోచనలు, కళాత్మక నైపుణ్యాలు అభివృద్ధి చెందితేనే విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వ్యర్థ పదార్థాలతో రూపొందించిన కళాఖండాలు విద్యార్థుల వినూత్న ఆలోచనలకు నిదర్శనమని ప్రశంసించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల చిత్రాలు, మోడల్స్, అలంకరణ వస్తువులు తయారు చేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ బాటిళ్లు, పేపర్ కప్పులు, పాత కార్డుబోర్డులు, పత్రికల కాగితాలతో తయారు చేసిన వినూత్న కళాఖండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ప్రదర్శనను చూసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. వ్యర్థ పదార్థాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా పర్యావరణాన్ని కాపాడే సందేశం విద్యార్థులకు చేరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తా



**బెల్లంపల్లి ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి మున్సిపాలిటీలోని రైల్వే స్టేషన్ పెద్దనపల్లి 10వ వార్డులో సిపిఐ పార్టీ అభ్యర్థి గుర్రాల శారద సార య్య గెలుపు కొరకు శుక్రవారం ఇంటింటికి పాదయాత్ర ఊరేగింపు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి,బొల్లం పూర్ణిమ,బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ... బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అవినీతిపరులైన బూర్జువా పార్టీల అభ్యర్థులను ఓడించాలని,ప్రజా సమస్యలపై స్పందిస్తూ పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం పోరాటాలు చేసే కమ్యూనిస్టు పార్టీని ఆదరించి కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు అభ్యర్థి గుర్రాల శారద గుర్రాల సారయ్య,గోలేటి రాయలింగు,నస్పూర్ భీమయ్య, మారాలు అవార్డు ప్రజలు పాల్గొన్నారు...

# విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలి






**యర్రగొండపాలెం ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** పట్టణానికి సమీపంలోని ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల బాలురు పాఠశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బుడితి పెద్దిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం పదోవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు.ముందుగా చదువుల తల్లి సరస్వతీకి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యా శాఖ అధికారులు పి ఆంజనేయులు,మల్లు నాయక్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా యంఈఓలు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను నిర్దేశించిన మార్గదర్శకాలను చక్కగా పాటించి ఉన్నత ఫలితాలను సాధించేలా శ్రమించాలని సూచించారు.తరగతి గదుల్లో బోధించే విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతాయని అవి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు.10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి విద్యార్థి జీవితంలో పొందే మొట్టమొదటి పట్టాను చాలా ప్రశంసనీయంగా అందుకోవాలని అన్నారు.తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశయాలను సరైన క్రమంలో పయనించి వాటిని సాధించే దిశగా ప్రయత్నం చేయాలని చెప్పారు.అనంతరం ప్రిన్సిపాల్ పెద్దిరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి విషయంలో తోడుగా ఉన్నామని చెప్పారు10వ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేసానని చెప్పారు.విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు యంఈఓ ఇందిరా ప్రసాద్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు...



**ఆలేరు ఫిబ్రవరి 6. (అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ఎన్నికల విధులలో వ్యవహరించాల్సిన జాగ్రత్తలను తెలిపారు. బ్యాలెట్ బాక్స్ వినియోగంపై పలు సూచనలు చేశారు. ఎన్నికలలోనే పలు విషయాలపై అవగాహన కల్పించారు . నేను రాను నేట్రైనింగ్ ప్రోగ్రామ్ ను తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి, ఆర్డిఓ కృష్ణా రెడ్డి, సహాయ జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు వి ఆంజనేయులు, ఎం సత్యాంజనేయ ప్రసాద్, పి అనురాధ, హేమంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు వెంకటేష్, ఏం తిరుపతి రెడ్డి, కే ఉమా శంకర్, ఎస్ సత్తిరెడ్డి, సిహెచ్ ఉదయ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ బి జగన్ మోహన్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య....

**ఆలేరు ఫిబ్రవరి 6.(అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రజలు అవకాశం ఇవ్వాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రజలను కోరారు. శుక్రవారంనాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ఆయన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డిలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలి

### ఐఎఫ్టియు పిలుపు...





**ఆలేరు ఫిబ్రవరి 6. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం ఇస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టకరమైన నాలుగు లేబర్ కోడ్ల అమలును తక్షణమే ఉపసంహరించుకోవాలని ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్ లు ప్రజలను కోరారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఐఎఫ్టియు, ఏఐకేఎంఎస్ ల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం మానుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా అన్ని వర్గాల ప్రజలు ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కళ్లెపు అడివయ్య, ఇక్కిరి సహదేవ్, పద్మ సుదర్శన్, చీరబోయిన కొమురయ్య, కట్ట సమరసింహారెడ్డి, కొమ్మిడి గోపాల్ రెడ్డి, మారుజోడు సిద్దేశ్వర్, చింతకింది సత్యనారాయణ, ఐల యాకయ్య, ఇక్కిరి బీరయ్య, తదితరులు పాల్గొన్నారు....

# సర్దార్ బస్తీలో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్



**కాగజ్ నగర్ ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా కాగజ్ నగర్ పట్టణం లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా సర్దార్ బస్తీ 5వ వార్డులో ఇంటింటి ప్రచారా కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ కాగజ్ నగర్ మున్సిపాలిటీకి ప్రజా ప్రభుత్వం 19 కోట్ల రూపాయలు నిధులు కేటాయించిందన్నారు. అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సొల్లేటి విజయలక్ష్మి గారి చెయ్యి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# జ్యూస్ కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ యాకమ్మ




**ఆలేరు ఫిబ్రవరి 6. (అఖండభూమి న్యూస్):యాదాద్రి** భువనగిరి జిల్లా పాలేరు మండలంలోని కోరంపాక గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మి మణికంఠ సూపర్ జ్యూస్ కేంద్రాన్ని శుక్రవారం నాడు గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాల వైపు దృష్టి సారించడం గొప్ప విషయంగా అభివర్ణించారు. యువత స్వయం శక్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ జర్నలిస్టు బైరి విశ్వనాథం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్, నాయకులు గుండె యాదగిరి, వార్డు సభ్యులు బెదరబోయిన తిరుపతమ్మ, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## పరిగిలో కమలం దూకుడు భారీ మెజార్టీతో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి





**పరిగి. ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** పరిగి మున్సిపాలిటీలో బీజేపీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. 8వ వార్డులో పార్టీ బలపరిచిన అభ్యర్థి అంగోత్ మహేందర్ బాబీబాయి, 10వ వార్డులో బండలింటి రామచంద్రయ్య, 17వ వార్డులో అంతారం సురేఖలకు మద్దతుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వార్డులలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను నేరుగా కలుసుకుని కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయని తెలిపారు. అదే అభివృద్ధి పరిగి పట్టణంలోనూ కొనసాగాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీ ఎప్పుడూ ముందుంటుందని, పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. బీజేపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి బీజేపీ అభ్యర్థులు కట్టుబడి పనిచేస్తారని తెలిపారు. పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీ అభ్యర్థులు సమర్థంగా పనిచేస్తారని పేర్కొన్నారు. ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థులను విజయతీరాలకు చేర్చాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. వార్డులలో బీజేపీకి అనుకూల వాతావరణం కనిపిస్తోందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## ఆటోని ఢీ కొట్టిన గుర్తుతెలియని కారు



**బూర్గంపాడు,ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,బూర్గంపాడు మండలంలోని మోరంపల్లి బంజర్ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తుతెలియని రెడ్ కలర్ కారు అతి వేగంగా వెళ్తూ కూరగాయలు ఆటోని ఢీకొట్టింది.ఈ దుర్ఘటన వల్ల ఆటో పూర్తిగా నుజునుజ్జయింది.ఆటో డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యాయి.స్థానికుల సహాయంతో అతన్ని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి కారు డ్రైవర్ ఎవరో తెలియడం లేదు.స్థానికులు పోలీసులకు వెంటనే సమాచారం అందించగా, ఎస్ఐ స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు విచారణ చేపట్టి సాక్ష్యాలు సేకరిస్తున్నారు.పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## వివక్షకు తావులేని సమాజం కోసం



**గుంతకల్ ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్) :** రెవెన్యూ డివిజనల్ అధికారిఆదేశాలు మేరకు, డాక్టర్ అరుణ మరియు రఘునందన్ ఆధ్వర్యంలో ఈరోజు ఏడవ సచివాలయం పాత గుంతకల్లు అంగన్వాడి కేంద్రం నందు లింగ వివక్షత అవగాహన మరియు బాల్య వివాహాలపై వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ డాక్టర్లు మాట్లాడుతూ మహిళలు, ఆడపిల్లలపై వివక్ష లేని సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. సందర్భంగా శ్రీ సత్యనారాయణ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యపరంగా, సామాజిక పరంగా ఎదిగేందుకు విద్య ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా వివక్షత లేని సమాజ నిర్మాణం కూడా సాధ్యమవుతుందన్నారు. సమాజంలో నెలకొన్న అశాస్త్రీయ భావజాలాన్ని రూపుమాపేందుకు సిద్ధమవ్వాలని తెలిపారు .సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఇందిరమ్మ మాట్లాడుతూ బాల్య వివాహరహిత సమాజం ఏర్పాటు కి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ డిప్యూటీ కమిషన్ ఆరోగ్య కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు అంగన్వాడికార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తుల కోసం నీటి సౌకర్యాన్ని తమ వంతు సహకారం





**వెల్దుర్తి ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్) :** వెల్దుర్తి పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో వెలసిన కామేశ్వర సహిత బ్రహ్మేశ్వర స్వామి ఆలయం నందు భక్తుల కోసం నీటి సౌకర్యాన్ని తమ వంతు సహకారం దించేందుకు వెల్దుర్తి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త ప్రశాంత్ సహకారంతో, దాదాపు లక్ష రూపాయల ఖర్చుతో కొత్త బోరుమోటారును ఏర్పాటు చేశారు. కామేశ్వరీదేవి మరియు బ్రహ్మ గుండేశ్వరుడి గర్భగుడులకు, అలాగే కోనేటికి పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించేలా ఏర్పాటు చేశారు. నిల్వ కోసం వాటర్ ట్యాంకులు మరియు ట్యాప్‌లను కూడా ఏర్పాటు చేశారు. దీంతో దాత ప్రశాంత్, ఉత్సవాల ఛీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ టి. హనుమంతరావ్ చేతుల మీదుగా మోటారు ప్రారంభించడం జరిగింది. దీనివల్ల ఉత్సవాల సమయంలో మరియు సాధారణ రోజుల్లో భక్తులకు, అభిషేకాలకు నీటి ఇబ్బందులు తొలగిపోయాయి కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొమ్మన పెద్దిరెడ్డి మరియు ఆలయ ఈఓ ఆంజనేయులు దాతను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు తేలి కాన్ఫరెన్స్..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల 2026 సందర్భంగా పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్ల పై ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని శుక్రవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పి లతో సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీఓ వీణ, మున్సిపల్ కమిషనర్, ఇతర సంబంధిత అధికారులు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పి రాజేష్ చంద్ర మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందని ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా అన్ని భద్రతా చర్యలు పకడ్బంది బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించిన, అజెండాలో భాగంగా పోలింగ్ బృందాల తయారీ, పోలింగ్‌కు అవసరమైన సామగ్రి పంపిణీ అంశాలపై విస్తృతంగా చర్చించారు. పోలింగ్ బృందాల నియామకం పారదర్శకంగా, సమర్థవంతంగా జరగాలని, ఎన్నికల సామగ్రి సమయానికి అన్ని పోలింగ్ కేంద్రాలకు చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఎన్నికల అబ్జర్వర్ అధికారులను ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు తో పాటు భోజనవసతి కల్పించాలని పోలింగ్ సిబ్బంది ఎలాంటి అసౌకర్యం లేకుండా విధులు నిర్వహించేలా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

– కలెక్టర్ జితేష్.వి.పాటిల్.... జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్





**కొత్తగూడెం, ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత అన్ని రంగాల్లో ముందుండేలా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఎస్పీ రోహిత్ రాజు అన్నార. చర్ల మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీడా మైదానంలో సిఎం కప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్,ఎస్పీ చర్ల మండలం పూజారి గూడెం శివార్లలో స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ నిధుల సహకారంతో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమైన క్రీడా మైదానంలో సిఎం కప్ ప్రారంభోత్సవానికి శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్,ఎస్పీ రోహిత్ రాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.చర్ల మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో 75 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబడిన క్రీడామైదానంలో ఈ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.భద్రాచలం,దుమ్ముగూడెం,చర్ల మండలాల్లోని యువ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొననున్నారు.కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,అథ్లెటిక్స్,క్యారమ్స్,బ్యాడ్మింటన్ పోటీలలో భద్రాచలం డివిజన్లోని క్రీడాకారులు ఉత్సాహంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ మాట్లాడుతూ...ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు.క్రీడల పట్ల మక్కువ ఉన్న ఏజెన్సీ ప్రాంత యువత తమ ప్రతిభను చాటుకోవడానికి ఈ క్రీడా పోటీలు మంచి అవకాశం అని తెలిపారు. ఇప్పటికే భద్రాచలం,దుమ్ముగూడెం,చర్ల మండలాల్లోని ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి,జాతీయస్థాయి,అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో తమ సత్తాను చాటుకుంటున్నారని,ఇంకా ఎంతో మంది క్రీడాకారులు ఈ ప్రాంతం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.చర్ల సిఐ రాజు వర్మ కృషితోనే ఈ క్రీడామైదానం త్వరగా క్రీడాకారులకు అందుబాటులోకి వచ్చిందని ఆయన కృషికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ...జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అన్ని రంగాల్లో రాణించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు.జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే మారుమూల గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని,ఇక ముందు కూడా ఏజెన్సీ ప్రాంతవాసుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను అందించడంలో ఇతర శాఖల సమన్వయంతో పోలీస్ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో చర్ల సీఐ రాజువర్మ నిరంతర కృషితోనే ఈ మైదానం త్వరితగతిన మన ముందుకు వచ్చిందని తెలిపారు.భద్రాచలం డివిజన్లోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరాలని కోరారు.ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ సెక్రటరీ పరందామయ్య రెడ్డి,చర్ల సిఐ రాజువర్మ,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సభతో దోమలో ట్రాఫిక్ కట్టుదిట్టం

తిమ్మాయపల్లి--ఊట్పల్లి ప్రధాన రహదారి మూసివేత

ఉదయం 9 నుంచి రాత్రి 7 వరకు ఆంక్షలు --

ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలి



**దోమ. ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్):** దోమ మండలంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్వహించనున్న భారీ బహిరంగ సభ నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పోలీసులు కట్టుదిట్టం చేశారు. సభకు భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రతా ఏర్పాట్లలో భాగంగా కీలక రహదారులపై తాత్కాలిక ఆంక్షలు విధిస్తున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ప్రకటించారు. నేడు జరిగే బహిరంగ సభను పురస్కరించుకుని ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు తిమ్మాయపల్లి -- ఊట్పల్లి మీదుగా పరిగికి వెళ్లే ప్రధాన రహదారిని పూర్తిగా మూసివేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. సభకు వచ్చే వాహన రద్దీ, భద్రతా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమయంలో దోమ నుంచి పరిగి, గడిసింగపూర్ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బాస్‌పల్లి, బొంపల్లి మార్గాలను వినియోగించాలని సూచించారు. అలాగే పరిగి నుంచి దోమ వైపు వచ్చే వాహనదారులు కూడా ఇదే ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని పోలీసులు కోరారు. ట్రాఫిక్ మళ్లింపులపై స్పష్టమైన మార్గదర్శకాలు ఏర్పాటు చేయడంతో పాటు సంబంధిత ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు అధికారులు తెలిపారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని ఎస్పీ స్పష్టం చేశారు. అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు, అత్యవసర సేవా వాహనాలకు నిరంతరంగా రాకపోకలు సాగేందుకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజల భద్రతను ప్రధానంగా భావించి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేస్తున్నామని తెలిపారు. సభ సందర్భంగా భారీ వాహన రద్దీ ఏర్పడే అవకాశం ఉన్నందున వాహనదారులు ముందస్తుగా తమ ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవాలని పోలీసులు సూచించారు. ట్రాఫిక్ సూచనలు, పోలీసుల మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ సహకరించాలని ఎస్పీ ప్రజలను కోరారు. సభ సజావుగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# కలచట్లలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ప్రారంభం









**ప్యాపిలి ఫిబ్రవరి 06 (అఖండ భూమి న్యూస్) :** మండలంలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తరించే దిశగా కీలక అడుగు పడింది. ప్యాపిలి మండలం, కలచట్ల గ్రామంలో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డ్) పీఎఫ్ఏ, సైడ్ సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ బీఆర్సీ (బయో రిసోర్స్ సెంటర్) ను ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపడం వల్ల వ్యవసాయ ఖర్చులు తగ్గడమే కాకుండా నేల ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి బీఆర్సీ కేంద్రాలు ఏర్పాటవడం వల్ల రైతులకు అవసరమైన ప్రకృతి వ్యవసాయ ఇన్‌పుట్లు ఒకే చోట అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామాల రైతులకు అవసరమైన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, జీవ వనరులు సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దీంతో రైతుల ఖర్చులు తగ్గి, పర్యావరణహిత వ్యవసాయం విస్తరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం రైతులకు మాత్రమే కాకుండా సమాజానికి కూడా ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిస్తుందని అన్నారు. కలచట్లలో ప్రారంభమైన ఈ బీఆర్సీ సెంటర్ చుట్టుపక్కల గ్రామాల రైతులకు సేవలందిస్తూ ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కేంద్రబిందువుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బీఆర్సీ సెంటర్ ద్వారా జీవామృతాలు, కషాయాలు, ఇతర ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు రైతులకు సులభంగా, తక్కువ ఖర్చుతో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దీంతో రసాయన ఎరువులపై ఆధారపడటం తగ్గి, పర్యావరణహిత వ్యవసాయం ప్రోత్సాహం పొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మన్న వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి నాగరాజు , ఏపీఎం కృష్ణమూర్తి గారు, ఎంపీడీవో గారు, ప్రకృతి వ్యవసాయ అదనపు డీపీఎం అబ్దుల్ సలాం , నాబార్డ్ డి డీ కార్తీక్ మరియు సైడ్ ఎన్జీఓ ప్రతినిధి దామోదర్ రెడ్డి , టీడీపీ మండల నాయకులు, గ్రామ నాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బీఆర్సీ యజమాని మనోహర్ ఈ కేంద్రాన్ని రైతులకు అందుబాటులో ఉంచి ప్రకృతి వ్యవసాయ విస్తరణకు తోడ్పడతామని తెలిపారు.